www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Ananthapuramu | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

రేపే ఏపీ ఐసెట్

అనంతపురం సెంట్రల్, మే 4: ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకోసం ఏపీ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్టును (ఐసెట్-2024) సోమవారం నిర్వహిస్తామని సెట్ చైర్మన్, ఎస్కేయూ వీసీ హుస్సేన్‌రెడ్డి శనివారం తెలిపారు. సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ మురళీక్రిష్ణతో కలిసి ఐసెట్ నిర్వహణ గురించి ఎస్కేయూలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 27వరకు ఆన్‌లైన్ ద్వారా ఐసెట్‌కు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఏపీ, తెలంగాణ నుంచి 48,828 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 47 పట్టణాలతోపాటు హైదరాబాద్, సికింద్రబాద్‌తో కలిపి మొత్తం 113 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, హాల్ టిక్కెట్ మినహా ఎలాంటి పరిపకరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమంతిచబోమని స్పష్టంచేశారు.



మాట్లాడుతున్న వీసీ హుస్సేన్‌రెడ్డి

ఇదీ పరిస్థితి..

- బొలిగుండ్ల చంద్రశేఖర్.. నార్పల మండలం పి.బండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 5న బుక్కరాయసముద్రంలో జరిగిన ఎన్నికల శిక్షణ కేంద్రంలో ఆర్‌ఓకు ఫారం-12 ఇచ్చారు. అనంతపురం ఆర్వోకు అక్కడి నుంచి దరఖాస్తు చేరాలి. ఓటు వేయడానికి శనివారం వెళితే.. జాబితాలో పేరు కనిపించలేదు.

- అనంతపురం నగరంలోని శారదా నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి.. అనంతపురం రూరల్‌లో నివాసం ఉంటున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12ను అధికారులకు అందజేశారు. ఓటు వేయడానికి పంగల్ రోడ్డు వద్ద ఉన్న టీటీడీసీ సెంటర్‌కు వెళ్లగా.. జాబితాలో పేరు కనిపించలేదు. అధికారులను అడిగినా స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఆమె వెనుదిరిగారు.

- అనంతపురం కేఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కేపీ పద్మ, వేదవతి, రవికుమార్.. ఇలా ఆ పాఠశాల టీచర్లు ఎనిమిది మంది డీఆర్‌డీఏ కార్యాలయంలోని ఫెసిలిటీ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12 దరఖాస్తులు ఇచ్చారు. ఓటువేయడానికి టీటీడీసీకి వెళ్లారు. జాబితాలో వారి పేర్లు కనిపించలేదు. డీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చి.. తామిచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అడిగారు. ఇక్కడి అధికారులు తమకు సంబంధం లేదని అన్నారు.

- బుక్కరాయసముద్రంలోని ఎన్‌జీ రంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ నాలుగు నెలల క్రితం మడకశిరకు బదిలీ అయ్యారు. ఆయనకు అనంతపురం జిల్లాలో ఎన్నికల డ్యూటీకి వేశారు. ఆర్డర్ కాపీని ఈ నెల 2న ఆయన వాట్సాప్‌కు పంపించారు. ఆయనకు అనంతపురంలో ఓటు ఉంది. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుందామంటే.. ఈ నెల ఒకటో తేదీకే గడువు ముగిసింది. దీంతో ఆయన ఈ ఎన్నికల్లో ఓటు వేయడం సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఇలాంటోళ్లు మరో నలుగురు ఉన్నారని సమాచారం.

ఉష్ణోగ్రతలు
గరిష్ఠం కనిష్ఠం | 44.0 26.0



అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటువేయడానికి క్యూకట్టిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు



అనంతపురం డ్వామా కార్యాలయంలో అంతర్ జిల్లా ఓట్ల గల్లంతు గురించి అడుగుతున్న ఉద్యోగులు.. సమాధానం చెప్పలేక మౌనంగా కూర్చున్న ఎన్నికల సిబ్బంది

ఏదో జరుగుతోంది..!

- అధికార పార్టీకి వ్యతిరేక ఓట్లు తగ్గించే యత్నం..?
- అంతర్ జిల్లా పోస్టల్ ఓటరు జాబితాలో పేర్లు గల్లంతు
- టీటీడీసీ, డ్వామా వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల ఆందోళన

పోలింగ్ జాప్యం.. రెండోరోజు కొనసాగిన అధికారుల నిర్లక్ష్యం

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల చుట్టూ కుట్రలు

అనంతపురం విద్య/టౌన్, మే 4: ఉమ్మడి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ చుట్టూ కుట్రలు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తగ్గించేందుకు వ్యూహాత్మకంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఓటింగ్‌కు దూరం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిన తర్వాత ఉత్తర్వులు ఇవ్వడం, పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం ఎక్కడన్న దానిపై ఓటింగ్ రోజు వరకూ స్పష్టత ఇవ్వకపోవడం, ఫెసిలిటేషన్ సెంటర్లకు మధ్యాహ్నం 3 గంటలైనా బ్యాలెట్ పేపర్లు సరఫరా కాకపోవడం అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి.

ఆర్వోలకూ సమాచారం లేదు..

అనంతపురం జిల్లాలో ఓటు ఉండి.. ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎక్కడ ఓటు వేయాలి..? ఇతర జిల్లాల్లో పనిచేస్తూ.. అనంతపురం జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎక్కడ ఓటు వేయాలి అన్నదానిపై ఎన్నికల అధికారుల వద్ద స్పష్టత లేదు. పోస్టల్ ఓటర్లకు ఆర్వోలు క్లారిటీ ఇవ్వడం లేదు. ఓటు ఉన్న జిల్లాలోనే ఓటు వేయాలా...? లేక పనిచేస్తున్న జిల్లాలోనే ఓటు వేయాలా అన్న అనుమానాలను నివృత్తి చేయలేదు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తీవ్ర గందగరోళానికి గురవుతున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఎన్నికల విధుల్లో ఉన్నవారిని అడిగినా స్పష్టత ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నారు. ఆఖరికి రిటర్నింగ్ ఆఫీసర్ల వద్దకు వెళ్లినా స్పష్టమైన సమాచారం లేదని అంటున్నారు.



ఎండ, ఉక్కపోతకు క్యూలో అవస్థలు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

ఉద్యోగులు.. ఉపాధ్యాయుల ఆందోళన

అంతర్ జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతయ్యాయి. దీంతో కదిరి, ధర్మవరం నియోజకవర్గాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ రెండు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 150 మందికి రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికల విధులను కేటాయించారు. అనంతపురం శివారులోని టీటీడీసీలో ఎన్నికల శిక్షణకు హాజరైన వీరందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు శనివారం ప్రయత్నించారు. కానీ టీటీడీసీ ఫెసిలిటేషన్ కేంద్రంలో వారి ఓట్లు లేవని చెప్పడంతో ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినోద్ కుమార్ అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు. ఓటరు జాబితా పరిశీలించడానికి అందరినీ నగరంలోని డ్వామా కార్యాలయానికి రప్పించారు. అక్కడున్న అంతర్ జిల్లా ఓటర్ల జాబితాలో కూడా వీరి పేర్లు కనిపించలేదు. దీంతో మళ్లీ డ్వామా కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో తప్పు ఎక్కడ జరిగిందోనని కలెక్టర్ ఆరా తీశారు. శ్రీసత్యసాయి జిల్లాకు వారి జాబితా పంపినట్లు తేలడంతో అక్కడ బ్యాలెట్ ఇస్తారని కలెక్టర్ సూచించారు. దీనిపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము రాప్తాడు శిక్షణ కేంద్రంలో ఫారం-12 ఇచ్చామని, అక్కడ అడిగితే అనంతపురం జిల్లాలోనే ఓటు వేయాలని సూచించారని తెలిపారు. ఇప్పుడు శ్రీసత్యసాయి జిల్లాకు వెళ్లమంటే ఎలా అని ప్రశినంచారు. దీంతో కలెక్టరు వినోద్ కుమార్.. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరు అరుణ్ బాబుతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు నియోజకవర్గాల ఓటర్లకు అవకాశం కల్పిస్తామని కలెక్టర్ అరుణ్ బాబు చెప్పడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు శాంతించారు.

అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం

అంతర్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ అనంతపురం జిల్లాలో సాయంత్రం 5 గంటలైనా మొదలు పెట్టలేదు. విషయం తెలుసుకున్న కలెక్టరు వినోద్ కుమార్ సంబంధిత అదికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన కొందరు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు డ్వామా మీటింగ్ హాల్‌లో అప్పటికప్పుడు ఓటింగ్ సౌకర్యం కల్పించారు. అప్పటికే చాలామంది వెళ్లిపోవడంతో పదిమంది మాత్రమే ఓటు వేయగలిగారు.



ఓటు వేసేందుకు డ్వామా కార్యాలయం వద్ద మధ్యాహ్న సమయంలోనూ వేచిచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు


ఓటుకు నోట్లు..

అనంతపురం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైసీపీ నాయకులు, ఆ పార్టీకి అనుకూలమైన కొందరు సంఘాల నాయకులు బరితెగించి వ్యవహరించారు. ఓ చెట్టుకింద నిలబడి.. ఓటు వేయడానికి వస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను పిలిచి.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు ఇస్తామని ప్రలోభ పెట్టారు. కొందరికి అక్కడే నగదు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదు.

తప్పని తిప్పలు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రెండో రోజూ తిప్పలు తప్పలేదు. మొత్తం ఎనిమిది నియోజకవర్గాలలో నిర్లక్ష్యం కనిపించింది. నిబంధనల మేరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగాలి. కానీ కొన్ని చోట్ల 10 గంటలేనా అధికారులు, పోలింగ్ సిబ్బంది విధులకు రాలేదు. అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 9గంటలకు వచ్చారు. ఏర్పాట్లు కూడా అధ్వానంగా ఉండడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. మండు టెండలో మహిళలు అల్లాడిపోయారు. నీడ, నీరు ఏర్పాటు చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వామా కార్యాలయానికి ఓటింగ్ కోసం ఉదయమే వచ్చినా.. ప్రారంభం కాలేదు. విధుల్లో ఉన్న అధికారులను అడిగితే.. ఎప్పుడు జాబితా వస్తుందో తమకే తెలియదని అన్నారు. దీంతో చాలామంది ఓటు వేయకుండానే వెనుదిరిగారు.

నా విజయం తథ్యం..!



తాగునీటి సమస్యను ఏడాదిలోనే పరిష్కరిస్తా

టీడీపీ కూటమి గుంతకల్లు అభ్యర్థి గుమ్మనూరు జయరాం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గుంతకల్లు నియోజకవర్గంలో తన విజయం తథ్యమని, ఆలూరుకు మించిన భారీ విజయాన్ని అందుకుంటానని టీడీపీ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఆ వివరాలు..

- **నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందా? ఎలా పరిష్కరిస్తారు..?**

జయరాం: ఎక్కడి సమస్యలను పరిష్కరించాలన్నా నిధులు కావాలి. వైసీపీ ప్రభుత్వంలో నిధుల మాటే లేదు. ఎన్నికల తర్వాత టీడీపీ ప్రభుత్వం ఏర్పడేది ఖాయం. చంద్రబాబు అభివృద్ధికి కట్టుబడిన వ్యక్తి. ఆయన ద్వారా నిధులను తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాను.

- **మీరు స్థానికులు కాదన్న ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఎలా ఎదుర్కొంటారు?**

జయరాం: ఎక్కడి నుంచి వచ్చామనేది కాదు ప్రశ్న. ఏం అభివృద్ధి చేశామన్నది ముఖ్యం. ఇక్కడి ఎమ్మెల్యే కూడా మరొక చోటి నుంచి వచ్చిన వాడే. అతడు చేసింది శూన్యం. వెంకట రామిరెడ్డి వైఫల్యాలు, కబ్జాలే అతడిని చిత్తుగా ఓడిస్తాయి. అభివృద్ధి ఏంటో నేను చేసి చూపుతాను.

- **టీడీపీ హయాంలో చేపట్టిన అమృత్ పథకం వైసీపీ హయాంలో కూడా పూర్తికాలేదు. మీ చొరవ ఎలా ఉంటుంది?**

జయరాం: అభివృద్ధి విషయంలో వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు కనుకే ఆ పథకం పూర్తిచేయలేకపోయారు. చంద్రబాబు హయాంలో అమృత్ పథకం పూర్తిచేసి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాను.

- **గుత్తిలో తాగునీరు లేక ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది.. ఏం చేస్తారు..?**

జయరాం: ఒక్క సంవత్సరంలోనే తాగునీటి సమస్యను పరిష్కరిస్తాను. రాసిపెట్టుకోండి. ఇది నా ఎన్నికల హామీ.

- **పార్టీ వేవ్ ఉందికదా, మీ గెలుపు సునాయాసం అనుకుంటున్నారా?**

జయరాం: పార్టీకి ఉన్న గెలుపు పవనాలేకాదు, ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డిపై, వైసీపీపై ఉన్న ప్రజాగ్రహం కూడా నా భారీ విజయానికి బాటలు వేస్తుంది. ఇప్పుడు కూడా ప్రచారాల్లో ఎమ్మెల్యే కంటే ఆయన కూతురే ఎక్కువగా కనిపిస్తున్నారు. అసలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డా, లేక నైరుతమ్మా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరో పది రోజుల్లో వైసీపీ ఓడలు బండ్లవుతాయి.

- **గుంతకల్లు ఏసీఎస్ మిల్లు గురించి ఆలోచించారా?**

జయరాం: మిల్లు విషయంగా చిత్తశుద్ధితో ఆలోచిస్తే పరిష్కారం లభిస్తుంది. నేను ఎమ్మెల్యే కాగానే దానిపై దృష్టిని సారిస్తాను.

- **టీడీపీ వర్గాలూ మీ కారణంగా ఏకమయ్యాయి. సమూహాన్ని ఎలా మేనేజ్ చేస్తారు..?**


జయరాం: నా కారణంగా అనైక్యత ఉన్నచోట ఐక్యత సాధ్యపడింది కదా..! ఇది పార్టీకి మంచిదే కదా..! ఎవరినీ నేను దూరం చేసుకోను. సొంత లాభం అంతా మానుకొనైనా సరే నమ్మి వచ్చినవారికి న్యాయం చేస్తాను. అన్ని అడ్డంకులను అధిగమించి, అందరి సహకారంతో వచ్చే ఎన్నికల్లో విజయాన్ని అందుకుంటారు.

- **మెజారిటీ ఎంత ఉంటుందని భావిస్తున్నారు?**

జయరాం: టీడీపీకి ఈ ఎన్నికలు అద్భుత విజయాన్ని అందిస్తాయి. పార్టీకి ఇది నిజంగా అమృత కాలం. మంచి తరుణంలో టీడీపీ అభ్యర్థిగా నిలవడం నా అదృష్టం. ఆలూరులో కంటే భారీ విజయాన్ని ఇక్కడ అందుకుంటాను. ఇది తథ్యం. - గుంతకల్లు

నేడు అనంతకు చంద్రబాబు

సప్తగిరి సర్కిల్లో బహిరంగ సభ



అనంతపురం, మే 4(ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం అనంతపురం నగరానికి వస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని సప్తగిరి సర్కిల్లో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు హాజరవుతారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకూ నిర్వహించే ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో కలిసి చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం అన్నమయ్య జిల్లా అంగళ్లులో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి హెలిక్యాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.35 గంటలకు అనంతపురం నగరశివారు ప్రాంతం ప్రసన్నాయపల్లి సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల వరకూ సప్తగిరి సర్కిల్లో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారు. అనంతరం ఆ రాత్రికి బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో చంద్రబాబు బస చేస్తారు. చంద్రబాబు అనంతపురం నగరానికి వస్తున్న నేపథ్యంలో... ఆ పార్టీ జిల్లా ముఖ్య నేతలు, కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ బహిరంగ సభ ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను వెనక్కు తీసుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మాట్లాడుతున్న రామకృష్ణ

అనంతపురం విద్య, మే 4: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ల్యాండ్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చాలా ప్రమాదకరమైనదని, అది అమల్లోకి వస్తే రైతులు చాలా ఇబ్బందులకు గురవుతారని అన్నారు. వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రాజకీయ లబ్ధి కోసమే పింఛన్ల విషయంలో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పింఛన్లపై ఎన్నికల అధికారులు ఇచ్చిన ఆదేశాలను సైతం అధికారులు పక్కనబెట్టారని విమర్శించారు. వృద్ధులు ఎండలకు తాళలేక ఇబ్బంది పడుతున్నారని, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఏడుగురు మరణించారని, ఆ పాపం అధికారులదేనని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జగదీష్, ఇండియా కూటమి అనంతపురం అర్బన్ అభ్యర్థి జాఫర్, ఎంపీ అభ్యర్థి మల్లికార్జున, సీపీఐ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆనందంతో ఆగిన గుండె

ప్రచారంలో టీడీపీ కార్యకర్త మృతి



బండారు శ్రావణి రాకతో ఆనందంగా విజిల్ వేస్తున్న ఎరికల సుంకన్న.

శింగనమల, మే 4: టీడీపీ కూటమి అభ్యర్థి బండారు శ్రా వణి శ్రీ ప్రచారంలో నాగులగుడ్డం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎరికల సుంకన్న(60) మృతిచెందారు. శింగనమల మండలం నాగులగుడ్డంలో టీడీపీ కూటమి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామస్థులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఎరికల సుంకన్న ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థికి మద్దతుగా సంబరాలు చేసుకుంటూ.. నినాదాలు చేస్తూ కిందపడిపోయాడు. సుంకన్నకు గెండెపోటు వచ్చినట్లు గుర్తించి.. కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. సుంకన్న మృతికి బండారు శ్రావణి సంతాపం వ్యక్తం చేశారు.

నేడు ధర్మవరానికి అమిత్‌షా, చంద్రబాబు



బహిరంగ సభలో పాల్గొననున్న అగ్రనేతలు


భారీ ఏర్పాట్లు

ధర్మవరం, మే 4: ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదివారం ధర్మవరం విచ్చేస్తున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో పాల్గొని, ప్రసంగిస్తారు. ధర్మవరంలోని సీఎన్‌బీ కల్యాణ మండపం వెనుక భాగాన బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11.00 గంటలకు బహిరంగ సభ వేదిక వద్దకు అమిత్ షా, చంద్రబాబు చేరుకుని, ప్రసంగించనున్నారు. పెద్దసంఖ్యలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తరలిరానున్నారు. అందుకు అనుగుణంగా భారీ ఏర్పాట్లు చేపట్టారు. పట్టణం మొత్తం కాషాయ, పసుపు జెండాలతో నిండిపోయింది.





ముస్తాబవుతున్న సభావేదిక





ఫీజు రీయింబర్స్‌మెంట్ రాని విద్యార్థినులు

యాంత్రీకరణకు జగన్ పాతర..!

- ఐదేళ్లల్లో నామమాత్రంగా సీహెచ్‌సీ గ్రూపులకు ట్రాక్టర్ల మంజూరు
- రైతులకు అందని యంత్రపరికరాలు
- తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు, ఇతర పరికరాలకు మంగళం
- 'డ్రోన్' యంత్రాల ఊసేలేదు
- వైసీపీ పాలనలో సబ్సిడీకి దూరమైన రైతులు



యంత్రసేవ పథకం ద్వారా రైతు గ్రూపులకు అందించిన ట్రాక్టర్లు (ఫైల్)

అనంతపురం అర్బన్/ యాడికి: కరువు రైతులకు సబ్సిడీతో యంత్రపరికరాలు అందించే పథకాలకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మంగళం పాడారు. మరీ ముఖ్యంగా రైతులకు వ్యక్తిగతంగా సబ్సిడీతో యంత్ర పరికరాలు సరఫరా చేయలేదు. టీడీపీ హయాంలో గ్రూపులతోపాటు రైతులకు వ్యక్తిగతంగా రైతు రథం ట్రాక్టర్లు, పలు రకాల యంత్ర పరికరాలు అందజేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే యాంత్రీకరణ పథకాలను అటకెక్కించింది. గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌రెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో నమ్మి ఓట్లు వేసి గద్దెనెక్కించారు. అధికారంలోకి రాగానే మెరుగైన పథకాలతో తమను ఆదుకుంటారని కరువు రైతులు భావించారు. వారి ఆశలన్నీ అడియాశలయ్యాయి. నూతనంగా యాంత్రీకరణ పథకాలను అమలు చేయకపోగా టీడీపీ హయాంలోని పథకాలన్నీ రద్దు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో వైసీపీ పాలనపై కరువు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



యంత్ర పరికరాలు (ఫైల్)

పరికరాల పంపిణీ నిలిపివేత

వైసీపీ పాలనలో రైతులకు వ్యక్తిగతంగా యంత్రీకరణ పరికరాలు మంజూరు చేయడాన్ని ఆపేశారు. టీడీపీ హయాంలో రైతులకు వ్యక్తిగతంగా 40 నుంచి 50 శాతం సబ్సిడీతో ట్రాక్టర్ పరికరాలు, తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు, పీయూసీ, ఇతర పరికరాలు పంపిణీ చేసి చేయూతనిచ్చారు. రైతు రథం పేరుతో రైతులకు వ్యక్తిగతంగా ట్రాక్టర్లు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 2500 మందికిపైగా రైతులకు వ్యక్తిగతంగా రైతు రథం ట్రాక్టర్లు అందజేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఆయా పథకాలన్నీ పూర్తిగా రద్దు చేశారు. ఐదేళ్లల్లో ఏ ఒక్క రైతుకు వ్యక్తిగతంగా యంత్రీకరణ పరికరాలు మంజూరు చేయలేదు. దీంతో కరువు రైతులు సబ్సిడీకి దూరమయ్యారు. తప్పని పరిస్థితుల్లో బయట మార్కెట్‌లో ట్రాక్టర్, ఇతర రకాల పరికరాలు అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన దుస్థితిని రైతులు ఎదుర్కొన్నారు. తద్వారా ఆర్థిక భారం పడటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

అరకొరగా సీహెచ్‌సీ గ్రూపులకు మంజూరు

జిల్లా వ్యాప్తంగా 451 రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ఏర్పాటు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత యంత్రసేవ పథకం ద్వారా కస్టమ్ హైరింగ్ సెంటర్ల (సీహెచ్‌సీ)కు ట్రాక్టర్, ఇతర యాంత్రీకరణ పరికరాలు పంపిణీ చేశారు. ఐదేళ్లల్లో కేవలం 448 ఆర్బీకేల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున సీహెచ్‌సీ సెంటర్లకు ట్రాక్టర్, పరికరాలు పంపిణీ చేయడంతో సరిపెట్టారు. అందులోనూ స్థానిక అధికార పార్టీ నేతలు చెప్పిన గ్రూపులకే పథకాన్ని వర్తింపజేసి మిగతా రైతులకు మొండి చేయి చూపారు. సీహెచ్‌సీ సెంటర్లకు అరకొరగా ట్రాక్టర్, పరికరాలు అందజేసి రైతులను తామే ఉద్ధరించినట్లు వైసీపీ పాలకులు ఆర్భాటంగా చెప్పుకోవడం విమర్శలకు తావిస్తోంది.



డ్రోన్ ద్వారా పంటపై పురుగు మందు పిచికారీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

'డ్రోన్ల'పై చేతులెత్తేశారు..

అన్ని రకాల పురుగు మందుల పిచికారి చేసేందుకు సబ్సిడీతో డ్రోన్ యంత్రాలను పంపిణీ చేస్తామని వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి చేతులెత్తేసింది. పదోతరగతి, ఇంటర్ పూర్తి చేసిన వారి రైతుల గ్రూపులకు 40 శాతం సబ్సిడీ, వ్యవసాయ వృత్తి కోర్సులు పూర్తి చేసిన వ్యక్తి ఉన్న రైతు గ్రూపులకు రూ.50 శాతం సబ్సిడీ వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెండేళ్ల క్రితం డ్రోన్లు మంజూరుకు సంబంధించి రైతు గ్రూపులు, పైలెట్‌గా ఎంపిక చేసిన జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. రెండేళ్ల క్రితం జిల్లాకు తొలి విడతలో 93 డ్రోన్లు కేటాయించారు. ఆ తర్వాత జిల్లాలోని ఒక్కో మండలానికి ఒక్క డ్రోన్ చొప్పున 31 డ్రోన్లను కేటాయించారు. ఒక్క డ్రోన్ యంత్రాన్ని కూడా రైతు గ్రూపులకు అందజేయకపోయారు. దీంతో ఆయా రైతు గ్రూపు సభ్యులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

వైసీపీ హయాంలో పరికరాలు ఇవ్వలేదు

- నాగిరెడ్డి, రైతు, చిక్కేపల్లి, యాడికి మండలం



వైసీపీ హయాంలో వ్యక్తిగతంగా ఏ ఒక్క రైతుకు యంత్రీకరణ పరికరాలు ఇవ్వలేదు. గత ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో మద్దతునిచ్చాం. రైతుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి పథకాలు అమలు చేయకుండా తీరని అన్యాయం చేశారు. కేవలం కొన్ని సీహెచ్‌సీ సెంటర్లకు ట్రాక్టర్, పరికరాలు మంజూరు చేశారు. అందులోనూ వైసీపీ నాయకులు చెప్పిన గ్రూపులకే కేటాయించారు. ఏవైనా యంత్ర పరికరాలు కావాలంటే బయట మార్కెట్‌లో అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారు.

టీడీపీ హయాంలో సబ్సిడీలతో చేయూత

- ఆదిరెడ్డి, రైతు, వీరారెడ్డిపల్లి, యాడికి మండలం

టీడీపీ హయాంలో పలు రకాల సబ్సిడీ పథకాలతో రైతులకు చేయూతనిచ్చారు. అప్పట్లో రైతులకు వ్యక్తిగతంగా రైతు రథం పథకం ద్వారా సబ్సిడీతో ట్రాక్టర్లు పంపిణీ చేశారు. తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు, పీయూసీ పైపులు, ట్రాక్టర్ పరికరాలను 40 నుంచి 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేశారు. వైసీపీ వచ్చినప్పటి నుంచి పాత పథకాలన్నీ రద్దు చేశారు. జగన్ రైతులను ఉద్ధరిస్తాడని ఆశపడితే ఎలాంటి పథకాలు అమలు చేయకుండా మోసం చేశాడు. సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వకుండా కరువు రైతులపై ఆర్థిక భారాన్ని మోపారు. రైతులకు డ్రోన్లు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఒక్కటి కూడా ఇవ్వలేదు.



జగన్ దెబ్బకు పీజీ పరేషాన్..!

అనంతపురం సెంట్రల్: అమ్మా, అక్కా మీ పిల్లలను కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా చదివిస్తానని ప్రతిపక్ష నేతగా ఎన్నికల్లో చెప్పిన జగన్‌రెడ్డి.. గద్దెనెక్కగానే ప్లేటు ఫిరాయించారు. పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌పై కొర్రీలుపెట్టి ప్రైవేట్ కళాశాలల్లో చదివేవారికి ఇచ్చేదిలేదని పథకాన్ని ఎత్తివేశారు. ఉచితంగా చదివిస్తామంటే ఓట్లువేసి గెలిపించినందుకు తమ పిల్లల భవిష్యత్తును కాలరాశాడని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఫీజు రీయింబర్స్‌ను రద్దుచేయడంతో ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ సీట్లు ఖాళీ అయ్యాయి. ప్రవేశాలు ఆరు శాతానికి పడిపోయాయని కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. జేఎన్‌టీయూ, ఎస్కేయూ పరిధిలో ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తొమ్మిది, ఎంటెక్ 80, ఎంబీఏ, ఎంసీఏ 73 మొత్తం 162 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. గత విద్యా సంవత్సరంలో కన్వీనర్ కోటాకింద 16,737 సీట్లను కేటాయించగా 1064 మంది విద్యార్థులు మాత్రమే చేరారని, దీంతో ప్రవేశాల శాతం 6గా నమోదైందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కన్వీనర్ కోటా కింద ప్రవేశాలు పొందిన ప్రతి విద్యార్థికి టీడీపీ హయాంలో ప్రభుత్వమే కళాశాలల ఫీజులు చెల్లించిందని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు చంద్రబాబు హామీ

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రద్దుచేసినప్పటి నుంచి పీజీ చదవడానికి విద్యార్థులు ముందుకు రావడంలేదని కళాశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూటమి సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పునరుద్ధరిస్తామని, ఫీజు మొత్తాలను నేరుగా కళాశాలలకే చెల్లిస్తామని హామీనిచ్చారు. దీంతో పీజీ కోర్సులకు పూర్వవైభం సంతరించుకుంటుదని విద్యార్థులు, కళాశాలల యాజమానులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నా.. నా.. అంటూనే..

'నా పేదలు, నా.. బీసీ, ఎస్టీ, ఎస్సీ'లు అంటూనే తేనెపూసిన కత్తిలాంటి మాటలతో వల్లెవేస్తున్నారని, నిజానికి ఆయా వర్గాల పేదలు పీజీ చేసి ఉద్యోగాలు చేయడం జగన్‌కు ఇష్టంలేక కక్షపూరితంగానే ఫీజురీయింబర్స్‌ను ఎత్తివేశాడని విద్యార్థులు మండిపడుతున్నారు. జగన్ నా అనిచెప్పుకునే వర్గాల విద్యార్థులే ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమతలేక డిగ్రీలకే పరిమితమై నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. డిగ్రీలో చదివిన సబ్జెక్టుల్లోని ఏదేని ఒకదానిపై పీజీలు, పరిశోధనలు చేయడం, ప్రొఫెషనల్ కోర్సులైన ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ ద్వారా ప్రాజెక్టులు చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు చెబుతున్నారు.


సొంతంగా ఫీజులు కడుతున్నాం: పీజీ విద్యార్థులు

వైసీపీ అధికారం చేపట్టాక ప్రైవేట్ కళాశాలల్లో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎత్తివేశారు. ఎన్నికల్లో కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా చదివిస్తానని హామీనిచ్చాడు. సీఎం కాగానే ప్లేటు ఫిరాయించి పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేశాడు. దీంతో కళాశాలలకు సొంతంగా ఫీజులు కడుతున్నాం. పీజీ పూర్తిచేస్తే ఏదైనా ఉద్యోగం లభిస్తుందని తద్వారా తల్లిదండ్రులకు ఆసరగా నిలబడాలన్న తపనతో ఫీజులు కట్టి చదువుతున్నాం.

కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఉత్తిదే..
పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు
భారీగా పడిపోయిన ప్రవేశాలు
పునరుద్ధరణకు చంద్రబాబు హామీ

జగన్‌ను సాగనంపాలి

బాలకృష్ణ, నగర కన్వీనర్, ఏఐఎస్ఏ



ఉచితంగా చదివిస్తానని హామీనిచ్చిన జగన్.. అధికారంలోకివచ్చి పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎత్తివేశారు. దీంతో జగన్‌ను గద్దెదింపి ఇంటికి సాగనంపేందుకు బాధిత విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇటు పేద విద్యార్థులు, అటు ప్రైవేట్ కళాశాలలు రోడ్డున పడ్డాయి.

పేదలపై కక్షగట్టిన జగన్:


బండారు శంకర్, జిల్లా కోశాధికారి, పీడీఎస్‌యూ



వేలాది కోట్లకు అధిపతి అయిన జగన్‌రెడ్డి పేదలపై కక్షకట్టారు. కన్వీనర్ కోటా ద్వారా ఉన్నత విద్యా ప్రవేశాలు పొందిన ప్రతి విద్యార్థికి ఫీజులు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అందుకు విరుద్ధంగా జగన్ ప్రభుత్వం వ్యవహరించింది. ఒక్కో కోర్సు పూర్తిచేయాలంటే రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులు చెల్లించాలి. ఉన్నత విద్యనందించి తమ జీవితాలను మెరుగు పరుచుకోవాలని విద్యార్థులు ఆకాంక్షించారు. వారి ఆశలను జగన్ గల్లంతుచేశారు.

మా భూములపై జగన్ పెత్తనమేంటి..?

- మా కష్టార్జితాన్ని హరించే హక్కు ఎవరిచ్చారు..?
- జగన్ తీరుపై రైతుల ఆగ్రహం
- ల్యాండ్ టైటిల్ చట్టంపై ఆందోళన
- ఆ చట్టాన్ని రద్దు చేస్తామన్న చంద్రబాబు
- చంద్రబాబుతోనే జతకడతామంటున్న అన్నదాతలు
- జగన్ ముంచేస్తున్నాడని వైసీపీ అభ్యర్థుల ఆవేదన



అనంతపురం, మే 4(ఆంధ్రజ్యోతి): 'అదేందో ల్యాండ్ టైట్లింగ్ యాక్టంటప్పా..! ఆ చట్టంతో మన భూములు ఇకనుంచి మనవి కాదంట..! ఇదేం చట్టమప్పా..?' అనే చర్చ జిల్లా రైతాంగంలో జోరుగా సాగుతోంది. ఏ గ్రామంలో చూసినా, ఏ ఇద్దరు రైతులు కలిసినా ఈ చట్టం గురించే మాట్లాడుకుంటున్నారు. రచ్చబండ, టీ స్టాల్స్, బీడీల అంగడి.. ఇలా ఎక్కడ చూసినా ఈ చట్టం గురించే చర్చించుకుంటున్నారు. 'ఏదో రాజశేఖర్‌రెడ్డి కొడుకు కదా... ఆయన లాగే రైతులకు మంచి చేస్తారని నమ్మి ఓట్లేసి ముఖ్యమంత్రిని చేస్తే.. రైతులను నిండా ముంచేందుకు తయారైనట్లున్నాడు. ఐదేళ్లు అధికారంలో ఉన్నా జిల్లాలో ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. ఒక కాలువ తవ్వలేదు. అదేమంటే ఏటా పెట్టుబడి సాగు కింద రూ.13,500 ఇస్తున్నా కదా అని చెప్పుకుంటున్నాడు. తీరా చూస్తే ఈయనిచ్చేదేమో రూ.7,500. అదికూడా రెండుసార్లు ఇస్తున్నాడు. మిగిలిన రూ.6 వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. రైతులను ఆదుకుంటానని జిల్లాకొచ్చిన ప్రతిసారీ చెబుతాడు. రైతు భరోసా తప్ప రైతును ఆదుకునేందుకు ఏమీ చేయలేదప్పా' అని అన్నదాతలు జగన్ పాలనపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలు పెట్టాడుగాని, అందులో అవసరానికి అనుగుణంగా మందులు, ఎరువులు ఉండవని అంటున్నారు. 'వ్యవసాయాన్ని నమ్ముకుని ఇప్పటికే నిండా మునిగిపోయాం. అప్పులపాలయ్యాం. ఏదో భూములున్నాయి కదా... అని బతుకు వెళ్లదీస్తున్నాం. రైతును రాజు చేస్తామని ప్రసంగాల్లో గొప్పగొప్ప మాటలు చెప్పారేగాని.. చేసిందేమీ లేదు. మా మానాన మేము బతుకుతుంటే.. మా భూములు మావి కాదనే విధంగా ఈ చట్టమేందప్పా..?' అని జిల్లా రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. రైతులను ఆదుకునేందుకు చట్టాలు చేయాలిగాని.. రైతులను మరింత ఇబ్బంది పెట్టే చట్టాలు ఎవరు చేసినా తప్పేనని ఆ వర్గాలు అంటున్నాయి.

ఆ హక్కు ఎవరిచ్చారు..?

'మా ముత్తాతలు, మా తాతలు, మా తండ్రుల నుంచి సంక్రమించిన భూములతో పాటు మా కష్టార్జితంతో కొన్న భూములు. అవి ఉన్నాయనే ధైర్యంతోనే బతుకుతున్నాం. మా కష్టార్జితాన్ని హరించే హక్కు జగన్‌కు ఎవరిచ్చారు..?' అని రైతులు ప్రశ్నిస్తున్నారు. 'ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రకారం ఒరిజినల్ పత్రాలు మాకీరంట. జిరాక్సులు మాత్రమే ఇస్తారంట. ఈ చట్టం దేశంలో ఎక్కడా లేదు. జగనన్న పాలనలోనే రాష్ట్రంలో ఈ చట్టం అమలవుతోందంట. ఇదెక్కడి న్యాయం..?' అని అన్నదాతలు మండిపడుతున్నారు. ఇదేనా రాజన్న రాజ్యమంటే..? అంటూ ఆ వర్గాలు అక్కసు వెల్లగక్కుతున్నాయి. 'ఇప్పటికే మాకు హక్కుగా సంక్రమించిన భూముల తాలూకు పాసుబుక్కుల మీద సీఎం జగన్ ఫొటో ముద్రించారు. అయినా నోరు మెదపలేదు. మా భూముల హద్దులు సూచించే సర్వే రాళ్లపైనా జగన్ ఫొటో వేశారు. ఏదో ముఖ్యమంత్రిలే అని పట్టించుకోలేదు. ఇప్పుడేమో ఈ చట్టం ద్వారా మా ఒరిజినల్ పత్రాలీకుండా... జిరాక్స్ ఇస్తాడంట. ఎవరైనా మా భూములు కబ్జా చేస్తే మా ప్రాంతంలో ఉండే కోర్టుకు వెల్లకూడదంట. ఏకంగా హైకోర్టుకు పోవాలంట. ఇదేమి చట్టం..? ఇదేమి పాలన..? ఎప్పుడూ చూడలేదబ్బా..' అని నిట్టూరుస్తున్నారు. ఎక్కడైనా భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాల్లో రాజముద్ర ఉంటే గౌరవం. రైతులు సంతోషిస్తారు. ప్రతిదాంట్లోనూ జగన్ ఫొటో వేస్తున్నారు. జీవితాంతం ఆయనే సీఎంగా ఉంటారా..? జగన్‌కు, అధికారులకు తెలీదా? అని రైతులు మండిపడుతున్నారు. 'అసలే అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నాం. ఇంట్లో ఏదైనా ఇబ్బందులు తలెత్తినాం, శుభకార్యాలు చేసినా, పిల్లోళ్లను పెద్ద చదువులు చదివించాలనుకున్నా... మా దగ్గర ఉన్న ఆస్తి భూములే. ఆ భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకొని అవసరాలను తీర్చుకునేవాళ్లం. ఈ చట్టంతో జిరాక్స్ కాపీలకు బ్యాంకోళ్లు డబ్బులు ఎందుకు ఇస్తారు..? ఆ మాత్రం ప్రభుత్వం ఆలోచన చేయదా..?' అని రైతుల నుంచి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. రాజకీయ విశ్లేషకులు, మేధావివర్గాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తున్నారు.

చంద్రబాబుతోనే మేలు..

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ఇప్పటికే రైతన్నల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి పులివెందులలో ప్రచారానికి వెళితే.. దీనిపై ఓ రైతు నిలదీశారు. తమ భూముల పాసుపుస్తకాలపై జగన్ ఫొటో ఎలా పెడుతారని భారతిని ప్రశ్నించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కల్యాణ్ సైతం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఎంత ప్రమాదకరమో ప్రచార సభల్లో స్పష్టంగా వివరిస్తున్నారు. ప్రజల భూములపై జగన్ పెత్తనమేమిటని ప్రతి సభలోనూ చంద్రబాబు ఎండగడుతున్నారు. దీనిపై రైతుల్లో చైతన్యం నింపుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆలోచనలో పడ్డారు. చంద్రబాబుతోనే జతకడితేనే బతుకులు మారుతాయన్న అభిప్రాయానికి వచ్చారు. చంద్రబాబు పాలనలోనే కరువు జిల్లాకు న్యాయం జరిగిందనే భావన రైతుల్లో వ్యక్తమవుతోంది. కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా జిల్లాకు తీసుకురావడంతో పాటు చెరువులు నింపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీ ఇచ్చి మేలు చేసింది చంద్రబాబే నని నమ్ముతున్నారు. జిల్లా మనవడినంటూ.. ఈ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. జగన్ మోసగించారని, బటన్ నొక్కుడుతోనే సరిపెట్టారని రైతులు మండిపడుతున్నారు.



ఆవేదనలో వైసీపీ అభ్యర్థులు

ల్యాండ్ టైట్లింగ్ చట్టం ఇప్పుడెందుకు అమలు చేయాల్సి వచ్చిందబ్బా..? ఈ చట్టమే మా కొంప ముంచనుందా..? అని వైసీపీ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఆ పార్టీ వర్గాల్లో ఈ చర్చ జోరుగా సాగుతోంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు నెలకొల్పకపోవడం, ఇచ్చిన మాట మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో ఆ వర్గాలు గుర్రుగా ఉన్నాయి. ఈ భయం వైసీపీ అభ్యర్థులను వెంటాడుతోంది. దీనికి తోడు మహిళలకు కూటమి మేనిఫెస్టోలో పెద్దపీట వేయడం, పెద్ద ఎత్తున ఆర్థిక చేయూతనందిస్తుండటం వైసీపీ అభ్యర్థులను అభద్రతాభావంలోకి నెట్టాయి. ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయోనన్న భయం వైసీపీ అభ్యర్థులను వెంటాడుతోంది.

మైనార్టీలను మభ్యపెట్టాలని జగన్ ఎత్తుగడ

టీడీపీ ఉన్నంతవరకూ ముస్లింలకు భయం లేదు
జగన్ మోసపూరిత మాటలను మైనార్టీలు నమ్మొద్దు
శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్

అనంతపురం రూరల్, మే 4: ముస్లిం మైనార్టీలను సీఎం జగన్ మభ్యపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ మండిపడ్డారు. కక్కలపల్లి క్రాస్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో రాప్తాడు నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో శనివారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకడిన సామాజికవర్గం దూదేకుల అని అన్నారు. వారి రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం గత ప్రభుత్వంలో చంద్రబాబు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దూదేకుల ఫెడరేషన్ నిధులను వాడుకుందని విమర్శించారు. ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఎన్నడూ చూడలేదని అన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసమే బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకుందని తెలిపారు. టీడీపీ ఉన్నంత వరకు ముస్లిం మైనార్టీలకు ఎలాంటి నష్టం జరగదని భరోసా ఇచ్చారు. మైనార్టీ రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని అన్నారు. చంద్రబాబు, పవన్‌పై విమర్శలు చేస్తూ.. ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. ముస్లిం రిజ్వరేషన్లను తొలగిస్తామని బీజేపీ పెద్దలు హైదరాబాదులో అన్నప్పుడు జగన్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కేసుల నుంచి బయట పడేందుకు కేంద్రం ముందు మోకరిల్లారని ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని నడిపించుకోవడానికి, అప్పుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన అసమర్థుడు జగన్ అని అన్నారు. ఐదేళ్ల కాలంలో రూ.పదిన్నర లక్షలకోట్లు అప్పుచేసి.. రాష్ట్రంలోని పుట్టిన ప్రతి బిడ్డ నెత్తిన రూ.3 లక్షలు అప్పు పెట్టారని విమర్శించారు. ఇప్పుడు కూడా ల్యాండ్ టైట్టింగ్ యాక్ట్ ముసుగులో ప్రజల భూములపై మరిన్ని అప్పులు తెచ్చుకుని పాలన సాగించాలని చూస్తున్నారని అన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపాలన్నదే టీడీపీ లక్ష్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 145 నుంచి 150 సీట్లతో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులకు ముస్లిం మైనార్టీలు తోడుగా ఉండాలని కోరారు.

- వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. టీడీపీ హయాంలో అమలైన పథకాలు కనుమరుగయ్యాయని అన్నారు. భూకబ్జాలు పెరిగిపోయాయని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ముస్లిం మైనార్టీలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాక్షసులు, కబ్జాకోరులకు కాకుండా మంచి కోరేవారికి అండగా నిలవాలని విన్నవించారు. వారి గెలుపులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ మాజీ చైర్మన్ నూర్‌మహమ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, జడ్పీ మాజీ చైర్మన్ తనయుడు ఉమర్, నూర్‌బాష దూదేకుల సంఘం నాయకులు ఖాసీం, దాదాఖలందర్ హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్

గోడౌన్ల నుంచి తరలిస్తున్న అధికార పార్టీ నాయకులు



ప్రభుత్వ మద్యం..
వైసీపీ పరం..!

- దుకాణాల నుంచి సైతం గుట్టుచప్పుడు కాకుండా సరఫరా
- సహకరిస్తున్న సిబ్బంది
- మద్యం బాబులు అడిగితే నో స్టాక్..
- స్కానర్లు పనిచేయడం లేదంటూ సాకులు
- చోద్యంచూస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు

ప్రభుత్వ మద్యం వైసీపీ పరమవుతోంది. ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నాయకులు.. అడ్డదారుల్లో ప్రభుత్వ మద్యాన్ని సొంతం చేసుకుంటున్నారు. అధికారం ఉంది కదా అని.. నేరుగా గోడౌన్ల నుంచే పలువురు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాల నుంచి సైతం రాత్రిళ్లు నిబంధనలకు విరుద్ధంగా కేసుల కొద్దీ మద్యం కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మద్యం దుకాణాల సిబ్బంది వారికి అన్నివిధాలా సహకారం అందిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మందుబాబులు వెళితే నోస్టాక్ అని చెబుతున్నారు. స్కానర్లు పనిచేయట్లేదనీ, వెబ్‌సైట్ రావట్లేదని సాకులు చెబుతున్నట్లు మందుబాబులు వాపోతున్నారు.

ధర్మవరం: సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ నాయకులు ముందుగానే ప్రలోభాలకు తెరతీస్తున్నారు. మద్యాన్ని కీలక అస్త్రంగా వాడుకుంటున్నారు. ఎరగా వేసి, కీలక వ్యక్తులను గుప్పిట్లో పెట్టుకుంటున్నట్లు సమాచారం. రహస్య ప్రాంతాల్లో మద్యం డంప్ చేసినట్లు సమాచారం. ఎన్నడూలేని విధంగా అధికార పార్టీ మాఫియా నియోజకవర్గ కేంద్రాల్లో రంగ ప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీనేతలు కొంతమంది నేరుగా ప్రధాన గోడౌన్లు, మండల కేంద్రాల్లోని ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి మద్యం కేసులను రహస్యంగా ఇప్పటికే తరలించి, డంప్ చేసినట్లు ఆ పార్టీకి చెందిన నాయకులే చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రాల వారీగా మద్యం, డబ్బు ఇప్పటికే పార్టీ ముఖ్య నాయకులకు అందజేసినట్లు తెలుస్తోంది. వారు మండల కేంద్రాల్లోని ఆ పార్టీ బూత్ ఏజెంట్లకు డబ్బు, మూడు మద్యం కేసులు అందించినట్లు సమాచారం. మరికొంత మంది నాయకులు నాటుసారా కాచే వారితో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది.



ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కొంతమంది సిబ్బంది.. అధికార పార్టీ నాయకుల నుంచి ముందస్తుగా డబ్బు తీసుకుని స్కానింగ్ చేసి, వారికి రాత్రికి రాత్రే రహస్యంగా మద్యం కేసులను సరఫరా చేస్తున్నట్లు సమాచారం. మద్యం ప్రియులు మందు కోసం వెళితే ఆన్‌లైన్ పనిచేయట్లేదనీ, స్కానింగ్ కాలేదని సాకులు చెబుతున్నారని, ప్రశ్నిస్తే వారికి మద్యం స్టాకు అయిపోయిందని చెబుతున్న మద్యం బాబులు వాపోతున్నారు. గట్టిగా నిలదీస్తే తాము అధికార పార్టీ కార్యకర్తలమనీ, తమనే ఎదిరిస్తావా అంటూ ఎదురు దాడికి దిగుతున్నట్లు సమాచారం. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 వరకు మద్యం దుకాణాలను తెరిచి ఉంచాల్సి ఉంది. మద్యం స్టాకు అయిపోయిందనీ, తాము ప్రభుత్వ ఆదేశాల మేరకే నడుచుకుంటామని చెబుతూ.. రహస్యంగా మద్యాన్ని బెల్టు షాపులకు అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతా పబ్లిక్‌గానే సాగుతున్నా.. ఎక్సైజ్ శాఖాధికారులు పట్టించుకోవట్లేదన్న విమర్శలు మూటగట్టుకుంటున్నారు. దీంతో మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

కేసులు నమోదు చేస్తాం: పృథ్వీ, ఎక్సైజ్ ఎస్ఐ, పుట్టపర్తి

ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మనిషికి ఒక మద్యం బాటిల్ మాత్రమే విక్రయిస్తున్నాం. ఎక్కువ బాటిళ్లు అమ్మినట్లు మా దృష్టికి వస్తే సీసీ టీవీ ఫుటేజీ ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

ఓటు వేసేందుకు స్పెషల్ సీఎల్

అనంతపురం విద్య, మే 4 : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల డ్యూటీలో ఉండే ఉద్యోగులు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్స్ లేదా పోస్టల్ ఓటింగ్ సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి ఒక రోజు స్పెషల్ సీఎల్ మంజూరు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో 845 జారీ చేసింది. ఈ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అన్ని శాఖల ఉన్నతాధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఎన్నికల కమిషనర్ ఆదేశించారు.

నా గోడు పట్టదా..?

పింఛన్ డబ్బు అందక వృద్ధురాలి అవస్థ
నాలుగురోజులుగా బ్యాంక్, సచివాలయం చుట్టూ ప్రదక్షిణ

యాడికి, మే 4: పింఛన్ డబ్బులు వస్తే మందులు, సరుకులు కొనుక్కోవచ్చు అనుకున్న కొంతమంది వృద్ధులు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలో బ్యాంక్, సచివాలయం చుట్టూ తిరుగుతూ ఎండలకు సొమ్మసిల్లి పడిపోయి మరింత అనారోగ్యానికి గురవుతున్నారు. ఇదే కోవలో పింఛన్ సొమ్ము అందక తీవ్ర ఇబ్బందులు పడుతోంది యాడికిలోని హాస్పిటల్ కాలనీకి చెందిన నరసమ్మ అనే వృద్ధురాలు. 4వతేది వచ్చినా పింఛన్ డబ్బులు రాకపోవడంతో జీవనానికి ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం మండుటెండలో సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న సచివాలయం వద్దకు వచ్చి అధికారుల వద్ద తన గోడు వెళ్లబోసుకుంది. ఆ వృద్ధురాలిని పలకరించగా ఇంతవరకు పింఛన్ సొమ్ము రాలేదని కన్నీరు పెట్టుకుంది. మొదట బ్యాంక్‌లో పడతాయని అధికారులు చెప్పారని, మూడురోజులుగా బ్యాంక్ చుట్టూ తిరిగానని, అకౌంట్‌లో పింఛన్ సొమ్ము పడలేదని చెబుతున్నారని వాపోయింది. సచివాలయం వద్దకువచ్చి అధికారులను అడిగితే మీ ఇంటివద్దకు వచ్చి ఇస్తామని చెబుతున్నారని తెలిపింది. పింఛన్ డబ్బులు వస్తే మందులు కొనుక్కుంటానని చెప్పింది. దీనిపై సచివాలయ కార్యదర్శిని వివరణ కోరగా నరసమ్మ పింఛన్ సొమ్ము బ్యాంకులో జమచేయనున్నట్లు మొదట జాబితాలో వచ్చిందని తెలిపారు. తర్వాత పరిశీలిస్తే ఇంటివద్దకు వెళ్లి ఇచ్చే జాబితాలో ఉందన్నారు. సాంకేతిక సమస్యతో ఇలా జరిగి ఉంటుందని, నరసమ్మకు ఇంటివద్దకు వెళ్లి పింఛన్ అందజేస్తామని తెలిపారు.



సచివాలయం వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధురాలు నరసమ్మ

భవనం సరే.. సౌకర్యాలేవీ..?

- ఎన్నికల కోసం హడావుడిగా ఆసుపత్రి ప్రారంభం
- వైద్యసదుపాయాలు లేక రోగుల అవస్థలు
- దయనీయంగా తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి



ప్రభుత్వ ఆసుపత్రి



పాతభవనంలో చికిత్స పొందుతున్న రోగులు

తాడిపత్రిటౌన్, మే 4: ఎన్నికలు వస్తున్నాయని తాడిపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రిని హడావిడిగా ప్రారంభించేసి పాలకులు చేతులు దులుపుకున్నారు. భవనం చూడడానికి రంగు హంగులతో కనిపిస్తున్నా.. లోపల కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైన పటారం... లోన లొటారం అన్నచందంగా ఆసుపత్రి పరిస్థితి తయారయింది. ఆసుపత్రిని ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా వాటిలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. పనులు పూర్తి చేయకుండా సంబంధిత కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడన్న ప్రచారం ఉంది. తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి మూడు జిల్లాలకు సరిహద్దుగా ఉంది. కడప, నంద్యాల, అనంతపురం జిల్లాల సరిహద్దు మండలాలు ఎక్కువగా తాడిపత్రికి కూతవేటు దూరంలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా తాడిపత్రికి తీసుకువస్తుంటారు. గతంలో 30 పడకల ఉన్న ఆసుపత్రిని ప్రస్తుతం వంద పడకలకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారు. సుమారు రూ.24కోట్లతో రెండేళ్ల క్రితం అట్టహాసంగా ప్రారంభించారు. ఎన్నికల హడావిడి రావడంతో తమ ప్రాబల్యాన్ని చూపించుకోవాలని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి పనులు పూర్తికాకుండానే ప్రారంభించారు.

వైద్య సదుపాయాలు నిల్

సుమారు రూ.24కోట్లతో నిర్మించిన వందపడకల ఆసుపత్రి బయటకు చూడడానికి ఇంద్రభవనంలాగా ఉండగా లోపల మాత్రం ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు. భవనంలో ఒక గదిలో మాత్రం ఓపీ సేవలు కొనసాగిస్తున్నారు. మిగతా గదుల్లో సదుపాయాలు లేకపోవడంతో రేకులషెడ్డుల్లోనే రోగులకు చికిత్సలు చేస్తున్నారు. గతంలో ఉన్న భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో నిర్మించారు. ప్రస్తుతం నిర్మించిన భవనంలో తాగు నీరు, మరుగు దొడ్లు, విద్యుత్ సౌకర్యం, వెంటిలేటర్ చికిత్సకు సంబంధించిన పైప్‌లైను సౌకర్యాలు ఇంతవరకు చేయకపోవడం దారుణం. కొన్ని గదులకు తలుపులు సైతం అమర్చలేదు.



కొత్త భవనంలో టైల్స్ పరచని దృశ్యం



బాత్రూంలో పైపు కనెక్షన్ ఇవ్వని దృశ్యం

రూ.6కోట్ల బిల్లులు పెండింగ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనుల కింద ఆసుపత్రి నిర్మాణం టెండరు నెల్లూరు జిల్లాకు చెందిన కంపెనీ దక్కించుకుంది. రూ.24 కోట్లతో ప్రారంభించిన పనులకు మొదటి దశలో బిల్లులు మంజూరయ్యాయి. భవన నిర్మాణం దాదాపు పూర్తిచేసినప్పటికి మిగిలిన బిల్లులు రాలేదన్న సాకుతో ఏకంగా పనులే నిలిపివేయడం పలు విమర్శలకు తావిస్తోంది. స్థానిక మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పలుమార్లు నాణ్యతపై విమర్శించారు. ఆసుపత్రిని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేసినా పట్టించుకోలేదు.

ఆసుపత్రిలో సదుపాయాలే లేవు

చూడడానికి మాత్రం ఆసుపత్రి ఇంద్ర భవనంలా ఉంది. లోపల పూర్తిస్థాయిలో వైద్యసదుపాయాలు కరువయ్యాయి. ఏరియా ఆసుపత్రి అని వస్తే ఇక్కడి సదుపాయాలు చూసి ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తోంది.

- అమర్‌నాథ్, తాడిపత్రి

పాతభవనంలోనే వైద్యం

దూరప్రాంతాల నుంచి వైద్యం చేయించుకోవాలంటే కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందికరంగా మారింది. పాతభవనంలో ఉక్కపోతకు గురికావాల్సి వస్తోంది. అక్కడ వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందికరంగా మారింది. ఆసుపత్రిలో అపరిశుభ్రత తాండవిస్తోంది. మరుగుదొడ్లు అధ్వానంగా ఉండడంతో వెళ్లలేని పరిస్థితి.

- మహమ్మద్ బాషా, టైలర్స్‌కాలనీ, తాడిపత్రి

ఆరోగ్యశ్రీ అపహాస్యం

- పేరుకుపోయిన బకాయిలు
- చికిత్సకు నిరాకరిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు
- వైద్యం అందక రోగుల అవస్థలు

ధర్మవరం, మే 4: పేదల వైద్యం కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అపహాస్యం పాలుచేశారు. పేరుకు మాత్రం ఈ పథకంలో చికిత్సలు అందించే వ్యాధులు సంఖ్య మూడు వేలకుపైగా చేర్చారు. పరిమితి రూ.5లక్షల నుంచి రూ.25లక్షలు పెంచేశారు. కానీ ఆ మేరకు వైద్యం అందలేదు. కోట్లాది రుపాయలు వ్యయం చేసి ఈ పథకం ద్వారా వైద్యసేవలు అందించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాన్ని తనయుడు జగన్‌రెడ్డి అటకెక్కించారు. కనీసం ఈ పథకం అమలు గురించి పట్టించుకోలేదు.

ఉమ్మడి అనంత జిల్లాలో 60 ప్రభుత్వాస్పత్రులు, 55 ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. రాజశేఖర్‌రెడ్డి అనంతరం ముఖ్యమంత్రులుగా పనిచేసిన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ పథకం అమలుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబునాయుడు సైతం ఆరోగ్యశ్రీ పథకానికి అంతే ప్రాముఖ్యతను ఇచ్చారు. గతంలో ఉన్న వ్యాధులకంటే మరికొన్నింటిని చేర్చారు. ఐదేళ్ల చంద్రబాబుపాలనలో ఏనాడూ ఈ పథకం అమలుపై ఇబ్బందులు తలెత్తలేదు. బిల్లులు బకాయిలు ఉన్నాయని ఆసుపత్రుల యజమానులు రోడ్డెక్క లేదు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కుర్చీ ఎక్కగానే ఆరోగ్యశ్రీకి అగచాట్లు మొదలయ్యాయి. వైద్యసేవలు అందించే ఆసుపత్రుల బిల్లుల బకాయిలు పేరుకుపోయాయి. దీంతో ఆయా ఆసుపత్రులు రోగులకు చికిత్సలు అందించడానికి నిరాకరిస్తున్నాయి. వైసీపీ రాష్ట్రంలోని రోగులతో ప్రభుత్వం చెలగాటమాడుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యసేవలు అందిస్తున్న ఆసుపత్రులకు కోట్ల రుపాయలు బిల్లులు బకాయి పడింది. దీంతో పలుమార్లు ఈ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపేస్తూ నిరసన తెలిపాయి. ఆటువంటప్పుడు కంటితుడుపుగా ప్రభుత్వం కొంత బకాయిలు విడుదల చేసేది. దీంతో పలు ఆసుపత్రులు రోగులకు చికిత్స అందించడం నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో రోగులు రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. విధిలేని పరిస్థితులలో వేలు, లక్షల రుపాయిల వ్యయం చేసి వైద్యం చేయించుకుంటున్నారు.

ఉద్యోగులపై 'రుద్దుడు'

రద్దు వదలి... కేసుల రుద్దుడు...!
వారంలో సీపీఎస్ రద్దు చేస్తామన్న జగన్
మాట తప్పి.. జీపీఎస్

అనంతపురం విద్య: వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఓట్లతో ఆటాడేస్తోంది. గత ఎన్నికలకు ముందు సీపీఎస్ ఉద్యోగులను నమ్మించింది. అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచేసింది. ప్రతిపక్షంలో ఉన్న జగన్ వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పాడు. తర్వాత 5 ఏళ్లలో ఇచ్చిన మాటను పక్కనబెట్టేశారు. అదలా ఉంచితే సీపీఎస్ రద్దు కోసం ఉద్యమ బాట పట్టిన ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కేసులు రుద్దాడు. నిరసన తెలిపిన ఉపాధ్యాయులను, ఉద్యోగులను పోలీసులతో బలవంతంగా అరెస్టు చేయించాడు. అక్కడితో ఆగకుండా కేసులు కూడా పెట్టించి, బెదిరింపులకు పాల్పడ్డాడు. జగన్ ప్రభుత్వంతో సీపీఎస్ ఉద్యోగులకు జరిగిన న్యాయం ఇదీ. జగన్ వైఖరిని ఐదేళ్ల భరించిన సీపీఎస్ ఉద్యోగులు ఈ ఎన్నికల్లో తామేంటో చూపిస్తాం అంటూ మండిపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 45 వేల మంది సీపీఎస్ టీచర్లు, ఉద్యోగులు జగన్ సర్కారుపై మండిపడుతున్నారు.

ఓట్ల కోసం జగన్ దొంగాట...

గత ఎన్నికల ప్రచారంలో జగన్ సీపీఎస్ ఉద్యోగులకు హామీ ఇచ్చాడు. రాష్ట్ర వ్యాప్తంగా తాను చేసిన పాదయాత్రల్లో పాల్గొన్న అనేక చోట్ల వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చాడు. సుమారు 109 సార్లు సీపీఎస్ రద్దు చేస్తానని జగన్ హామీ ఇచ్చినట్టు సీపీఎస్ ఉద్యోగులు చెబుతున్నారు. అయితే అప్పుడు ఓట్ల కోసం రద్దు చేస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చాక...సీసీఎస్ ఉద్యోగులను వదిలేశాడు. వాళ్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా నిలువునా తొక్కేకాయాలని చూశాడు.

అరెస్టులు, కేసుల బహుమానం..

సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ సీసీఎస్ ఉద్యోగులు నిరసనలు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఏటా సెప్టెంబరు 1న సీసీఎస్ ఉద్యోగులు నిరసలు తెలిపారు. ముఖ్యంగా 2021,2022 సంవత్స రాల్లో టీచర్లు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపడంతో ఉపాధ్యాయులకు బలవంతంగా నోటీసులు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా పోలీసులను పెట్టించి అరెస్టు చేయడంతోపాటు, గురువులపై కేసులు కూడా పెట్టించాడు. జిల్లా వ్యాప్తంగా పలువురు టీచర్లపై కేసులు పెట్టించి, వాళ్లను కట్టడి చేయాలని చూశారు. దీంతో తీవ్ర అసహనంలో ఉద్యోగులున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది వరకూ సీపీఎస్ ఉపాధ్యాయులు, మరో 20 వేల మంది వరకూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల ఉద్యోగులు ఉన్నారు. జిల్లాలో 45 వేల మంది వరకూ సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులున్నారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్....అధికార పీఠంపై కూర్చొన్న తర్వాత...ఉద్యోగులను అంతు చూసేలా...వ్యవహరించారని మండిపడుతున్నారు. సీపీఎస్ రద్దు చేయకపోగా...ఉద్యోగ సంఘాల నేతలతో ఎలాంటి చర్చలు జరపకుండా, వారి అభిప్రాయాలను తుంగలో తొక్కి. జీపీఎస్ తేవడం పట్ల ఉద్యోగులు మరింత మండిపడుతున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో తామేంటో ఓటు ద్వారా చూపిస్తామంటూ మండిపడుతున్నారు.

గద్దె దించితేనే తెలుస్తుంది



2019 ఎన్నికల ముందు జగన్ అధికారంలోకి రాగానే సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చాడు. ఐదేళ్లు గడిచినా సీపీఎస్ రద్దు చేయలేదు. జగన్ ఇచ్చిన హామీ అమలు చేయాలని ఉద్యోగులు శాంతియుతంగా నిరసన తెలిపినా...అక్రమ కేసులు బనాయించిన నీచమైన జగన్ ప్రభుత్వం. 2024 ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉద్యోగులు సిద్ధమయ్యారు.

- కుళ్లాయిస్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి, ఏఐఎస్ఎఫ్

అధికారంలోకి వచ్చాక మోసం

అధికారంలోకి వచ్చిన వారంలోపే సీపీఎస్ రద్దు చేస్తానని ఎన్నికల సమయంలో ఉద్యోగులకు హామీ ఇచ్చిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత జీపీఎస్ అనే కొత్త స్కీంను తీసుకొచ్చి ఉద్యోగులను మోసం చేశాడు. ఉద్యోగులు దాచుకున్న సీపీఎస్ డబ్బులను వాడుకుని సీపీఎస్ రద్దు చేయకుండా మాట మర్చాడు. ఉద్యోగుల్ని నమ్మించి మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఉద్యోగులు తగిన గుణపాఠం చెబుతారు.



- శ్రీనివాసుల రెడ్డి, ఫోర్టో

టీచర్లపై పగ..!



- విద్యార్థుల వివరాల నమోదుకు ఇంటర్నెట్ సమస్య
- పలు పాఠశాలల్లో సాధ్యంకాని వైనం
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు శూన్యం
- అవేవీ పట్టని ప్రభుత్వం
- టీచర్లకు గుడ్డిగా నోటీసులు
- మండిపడుతున్న ఉపాధ్యాయ సంఘాలు

కొత్తచెరువు, మే 4:

ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం పగబట్టింది. అడుగడుగునా ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఏచిన్న పొరబాటు జరిగినా బూతద్దంలో చూపిస్తూ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు లోనుచేస్తోంది. పొరబాటు లేకున్నా కూడా వేధింపులకు దిగుతోందని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు తిరిగి ఇంటికి వచ్చేలోపు పిల్లల చదువు ఏమో కానీ ప్రభుత్వం పెట్టిన కండీషన్లతో నలిగిపోతున్నాడు. ఉన్నతస్థాయి అధికారి సైతం తనిఖీల పేరుతో నానా యాగీ చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందుల పాల్జేస్తున్నారు. ప్రస్తుతం యూడైస్ యాప్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయలేదంటూ ఏకంగా జిల్లాలో 523 మంది ఉపాధ్యాయులు, 62 మంది ఎంఈఓలకు వారం రోజుల క్రితం షోకాజ్ నోటీసులు ఇవ్వడం కలకలం రేపుతోంది. మారుమూల పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యంలేక ఉపాధ్యాయులు.. విద్యార్థుల వివరాలు నమోదు చేయలేకపోయారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా ఉపాధ్యాయులు తప్పు చేసినట్లు చూపుతూ నోటీసులు జారీ చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పు ప్రభుత్వానిది.. శిక్ష తమకా అంటూ ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.



జిల్లాకు సరఫరా అయిన రూటర్స్

నోటీసుల వెనుక...

పాఠశాలలో చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు యూడైస్ యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఒక్కో విద్యార్థికి సంబంధించి 21 కాలమ్స్ భర్తీ చేయాల్సి ఉంటుంది. అందులోని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే రిపోర్టును పొందుపరచాలి. ఇలా ఒక్కో విద్యార్థికి అరగంటపైగా సమయం పడుతుంది. ప్రతి విద్యార్థి పూర్తి సమాచారం తెలుసుకోవాల్సి ఉంటుంది. ఆ విద్యార్థి ప్రోగ్రెస్ రిపోర్టు ప్రధానోపాధ్యాయుడి పర్సనల్ డేటాలో నమోదు చేయాల్సి ఉంటుంది. విద్యార్థికి సంబంధించి ఆటల పోటీలు, ఆరోగ్యం, నెలలో ఎన్ని రోజులు పాఠశాలకు వచ్చాడు తదితర విషయాలతో పాటు స్కూల్‌లోని సమస్యలు, వాటి స్థితిగతులను కూడా యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. వీటన్నంటినీ సమగ్రంగా రూపొందించాలంటే ఇంటర్నెట్ సదుపాయం తప్పనిసరి. పిల్లలకు చదువు చెప్పడం మానేసి, రోజూ వారి సమాచారాన్ని సేకరించడానికే సమయమంతా సరిపోతుందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

నోటీసులిచ్చాక.. రూటర్స్..

యూడైస్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయని ఉపాధ్యాయులు, ఎంఈఓలకు ఈనెల 23వ తేదీన నోటీసులు జారీ చేశారు. విచిత్రమేమిటంటే ఆ మరుసటి రోజు జిల్లాలోని 228 పాఠశాలలకు రూటర్స్ సరఫరా చేసినట్లు తెలుస్తోంది. ఆయా స్కూళ్లలో సిగ్నల్ లేక ఇంటర్నెట్ సమస్య ఉండడంతో ప్రత్యేకంగా రూటర్లను అమర్చనున్నారు. వీటి ద్వారా సమస్య పరిష్కారం అవుతుంది. ఈ లెక్కన పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య ఉందని విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికెళ్లినా.. పట్టించుకోకుండా గుడ్డిగా నోటీసులు ఇచ్చేశారన్న విషయం స్పష్టమవుతోంది. ఇంటర్నెట్ సమస్య లేకుంటే రూటర్స్ ఎందుకు సరఫరా చేశారన్న ప్రశ్న ఉపాధ్యాయ వర్గాల నుంచి ఉత్పన్నమవుతోంది.

ఇంటర్నెట్ సదుపాయం లేక..

యూడైస్ యాప్‌లో విద్యార్థుల వివరాల నమోదుకు ఇంటర్నెట్ తప్పనిసరి. మారుమూల గ్రామాల్లో ఇంటర్నెట్ సమస్య తలెత్తడంతో విద్యార్థుల వివరాలు నమోదు చేయడం ఉపాధ్యాయులకు కష్టంగా మారింది. సమస్యను ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వారు పెడచెవిన పెట్టారు. విద్యా సంవత్సరం పూర్తి కావడంతో పిల్లల సమగ్ర సమాచారాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు. కొన్ని పాఠశాలల్లో యూడైస్‌లో వివరాలు నమోదు చేయని విషయం తేలింది. ఇంటర్నెట్ సౌకర్యం లేదన్న విషయం కూడా తెలుసుకోకుండా ఉన్నతాధికారి ఇదే అదునుగా భావించి ఉపాధ్యాయులపై చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఎంఈఓలకు ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లాలో 523 మంది ఉపాధ్యాయులు, 63 మంది ఎంఈఓలకు నోటీసులు ఇచ్చారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏ తప్పూ చేయకున్నా.. వందలాది మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమమని మండిపడుతున్నాయి. సౌకర్యాలు సమకూర్చకపోతే ఎలా పనిచేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే నోటీసులు..



జిల్లాలోని ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను కూడా లేవని చూపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు నోటీసులను జారీ చేసింది. ఆ మేరకు తాము జిల్లాలోని ఉపాధ్యాయులు, ఎంఈఓలకు నోటీసులు జారీ చేశాం.

- మీనాక్షి, డీఈఓ

మీ ఓటుతోనే అభివృద్ధి సాధ్యం

అనంతలో వ్యాపార వర్గాలకు దగ్గుబాటి ప్రసాద్ పిలుపు.. ప్రత్యేక ఆకర్షణగా సినీ నటుడు అంబటి శ్రీనివాస్



దగ్గుబాటి ప్రసాద్, దగ్గుబాటి జగన్నాథ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

అనంతపురం అర్బన్, మే 4 : 'అనంత నగరం.. రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా అంతా మీ చేతుల్లోనే ఉంది.. ఆలోచించి నిర్ణయం తీసుకోండి.. ఓ ఓటుతోనే అభివృద్ధి సాధ్యం' అని వ్యాపార వర్గాలకు కూటమి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ కోరారు. శనివారం నగరంలోని కమలానగర్‌లో ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఇంటింటికి వెళ్లి కూటమి మెనిఫెస్టో అంశాలను వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే వ్యాపారవర్గాలకు కూటమి హామీలను వివరించారు. సినీ నటుడు అంబటి శ్రీనివాస్ ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో కలిసి సినీనటుడు ఉత్సాహంగా ప్రచారంలో భాగస్వామ్యులయ్యారు. టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని సినీ నటుడు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ... నగర అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఇప్పటి వరకు నగరంలో ఎలాంటి పరిస్థితులున్నాయో ఒక సారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వ్యాపారవర్గాల నుంచి టీడీపీకి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు ఆదివారం సాయంత్రం నగరానికి రానున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అనంతపురంలోని వైసీపీ పాలనలో చేసిందేమి లేదన్నారు. నగరంలో అధ్వాన పరిస్థితులు పోవాలంటే టీడీపీ ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతోపాటు డంపింగ్ యార్డును ఇతర ప్రాంతాలకు తరలిస్తామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు తదితర పనులు వేగవంతంగా పూర్తి చేస్తామ న్నారు. సినీనటుడు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలకు ఈ బానిస బతుకు వద్దని.. ఒక్కసారి ఆలోచించి టీడీపీకి ఓటు వేయాలని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారంలో పాల్గొన్న సినీనటుడు అంబటి శ్రీనివాస్

వైసీపీ నుంచి టీడీపీలోకి..: 24వ డివిజన్‌కు చెందిన కీలక నేత అశోక్‌కుమార్‌తోపాటు బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షుడు జశ్వంత్ వ్యాస్ ఆధ్వర్యంలో 250 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి దగ్గుబాటి ప్రసాద్ పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బెస్త సంఘం నాయకులు చంద్రబాబు, ఉమర్ పాల్గొన్నారు. అలాగే దగ్గుబాటిప్రసాద్ సోదరుడు దగ్గుబాటి జగన్నాథ్ ఆధ్వర్యంలో 2వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు మహబూబ్ బాషా, మధు, ఖాజాహుస్సేన్, క్రిష్టయ్య, చాంద్ బాషా, లక్ష్మిదేవి, మంగమ్మ, సావిత్రమ్మ టీడీపీలో చేరారు.

దగ్గుబాటి శ్రీలక్ష్మి ప్రచారం : అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దగ్గుబాటి శ్రీలక్ష్మి శనివారం 42, 43 డివిజన్లల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె వెంట తెలుగు మహిళలు విశాలాక్షి, విజయశ్రీ రెడ్డి ఉన్నారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

వలసలను ఆపడం చేతకాకే తోపు బెదిరింపులు : పరిటాల సునీత



పైలబోయలపల్లి మహిళతో పరిటాల సునీత



పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

చెన్నేకొత్తపల్లి, మే 4: ఈ ఎన్నికల్లో తనను ఆదరిస్తే.. రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాప్తాడు కూటమి అభ్యర్థి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని పులేటిపల్లి, పైలబోయలపల్లి, జింకలవంక, కోటంపల్లి, ఓబుళంపల్లి, నరసింగరాయునిపల్లి, ఆమిదా లకుంట, కనుముక్కల గ్రామాల్లో శనివారం ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్ది వైసీపీ నుంచి టీడీపీలోకి పెద్ద సంఖ్యలో చేరుతున్నారన్నారు. ఈ వలసలను ఆపుకోలేక తోపుదుర్తి బ్రదర్స్ గ్రామాలు తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఐదేళ్లలో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఎక్కడైనా ఒక అభివృద్ధి పని కూడా చేసిన దాఖలాలు లేవన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నా యన్నారు. గెలుపు ఎప్పుడో ఖాయమైందని మెజారిటీ కోసమే మరింత విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహి స్తున్నామన్నారు. ఈ ఎన్నికల తరువాత తోపుసో దరులు అడ్రసు లేకుండా పోవడం ఖాయమన్నారు. ఈ ప్రచారంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, కన్వీనర్ ముత్యాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబులేశు, ఓబిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎజ్జే శంకర్; చెన్నప్ప, ఆదెప్ప, మల్లికార్జున,పెద్దన్న, రమణ, వరలక్ష్మీ, రామస్వామి, జనసేన కన్వీనర్ ఇటికోటిక్రాంతికుమార్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం

అనంతపురంరూరల్ : పరిటాల సునీత సోదరి గుంటూరు లక్ష్మి, పరిటాల శైలజ, బైటీని చైతన్య. పరిటాల రాజేశ్వరి తదితరుల మండలంలోని కక్కలపల్లి పంచాయతీ పరిధి లోని ప్రభాకర్ చౌదరి కాలనీ, సీపీఎం కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. అలాగే రాప్తాడులో మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి, ఆయన సతీమణి ధర్మవరపు ధనలక్ష్మి, కుమారుడు ధర్మవరపు చేతన్ ప్రచారం నిర్వహించారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి..

అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఆత్మకూరు మండలం కేంద్రానికి చెందిన ఏడు కుటుంబాలు, కనగానపల్లి మండల కేంద్రం, బద్దలాపురం గ్రామాల నుంచి 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో ధర్మవరం ఇన్ చార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో రామగిరి మండలం మక్కినవారిపల్లి గ్రామం నుంచి ఐదు కుటుంబాలు, కనగానపల్లి మండలం బద్దలాపురం గ్రామం నుంచి రెండు కుటుంబాలు, పరిటాల సిద్ధార్థ సమక్షంలో కనగానపల్లి మండల కేంద్రం నుంచి 12 కుటుంబాలు, కే.ఎన్.పాళ్యం గ్రామం నుంచి 13 కుటుంబాలు చేరాయి. అనంతపురంరూరల్ మండలం కామారుపల్లి గ్రామం నుంచి ఆరు కుటుంబాలు, బాలజీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం పి కొత్తపల్లి గ్రామానికి చెందిన కొందరు పార్టీకి చేశారు. మొత్తం 65 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఈసారి టీడీపీ మెజార్టీ చూసి ఎమ్మెల్యే సోదరులు జీవితంలో ఎన్నికల్లో పోటీ చేయకూడదన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పరిటాల కుటుంబ సభ్యులు

సీఎం ఓ గజదొంగ... వీరాంజనేయులు ఇసుక దొంగ

కూటమి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, మే 4: రాష్ట్ర సంపదను సీం జగన్ దోచేస్తుండగా... నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు అక్రమంగా ఇసుక మాఫియా నడుపుతున్నారని, వారిని చిత్తుగా ఓడించాలని నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ అన్నారు. శనివారం నియోజకవర్గం కేంద్రంలోని శింగనమల, వెస్ట్ నరసాపురం, నాగులగుడ్డం తండా, మదిరేపల్లి, ఆకులేడు, లోలూరు గ్రామాల్లో ఆమె అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు అపూర్వ స్వాగతం పలికి... మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ... ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసింది ఏమీ లేదన్నారు. శింగనమల చెరువు లోకల్‌జైషన్ చేసినట్లు ఉత్త పేపర్లు, ఉత్తితి జీవోలు తెచ్చి రైతులను నట్టేట మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే భర్త ఆలూరు సాంబశివారెడ్డి ప్రస్తుత వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులను బినామీ పెట్టుకుని కోట్లాది రూపాయులు దండుకున్నారన్నారు. ప్రస్తుతం ఇలాంటి బినామీ అభ్యర్థులకు ఓటు వేస్తే నియోజకవర్గంలోని ఇసుక, మట్టి, సహజ వనరులన్నీ దోచుకుంటారన్నారు. ఇసుక దొంగలకు ఓటు వేయద్దని టీడీపీని గెలిపిస్తే.. నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు డేగల కృష్ణమూర్తి, కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ జెడ్పీటీసీ షాలినీ, మారుతీనాయుడు, అబ్దుల్ జిలానీ, వెంకటేష్, నాగముని, సత్తి, వెంకటనారాయణ, గంగాధర్, ఆది, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఉద్యోగులూ ఆలోచించి ఓటేయ్యండి

ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించి ఓటేయ్యాలని ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలంనరసానాయుడు , ముంటిమడుగు కేశవరెడ్డి సూచించారు. శనివారం బుక్కరాయసముద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన వారు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ, క్రాంటాక్టు ఉద్యోగులకు మోస పూరిత వాగ్దానాలు ఇచ్చి జగన్ రెడ్డి... గత ఎన్నికలలో ఓట్లు వేయించుకు న్నాడన్నారు. ఐదు సంవత్సరాలు ఉద్యోగులం దరినీ ఇబ్బందులు గురిచేయడంతో పాటు వారికి వేతనాలు, రావాల్సిన టీఏ, డీఏ, హెచ్‌ఆర్ఏ తదితరులు ఇవ్వకుండా దగా చేశారన్నారు. సీపీఎస్ రద్దు పేరుతో మోసం చేశారన్నారు. వైసీపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు.

నేడు ప్రచారం : బండారు శ్రావణి శ్రీ బుక్కరాయసముద్రం మండలంలోని రేగడికొత్తూరు, నీలంపల్లి, చెన్నంపల్లి, కేకే అగ్రహారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీకేఎస్ మండల కన్వీనర్ అశోక్ తెలిపారు.



శింగనమలలో ప్రచారం చేస్తున్న బండారు శ్రావణీశ్రీ, అంబికా లక్ష్మినారాయణ

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించాలని టీచర్ల ధర్నా

రాప్తాడు, మే 4: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించలేదని ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులకు దాదాపు 250 మందికి రాప్తాడు సమీపంలోని టీటీడీసీ కార్యాలయంలో ఎన్నికల శిక్షణ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు శిక్షణ అనంతరం శిక్షణా కేంద్రంలోనే ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించాలని ఆర్డర్ కాపీలో ఆదేశాలు జారీ చేశారు. అయితే శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించలేదు. దీంతో ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న హిందూపురం ఎంపీ అభ్యర్థి పార్థసారధి టీటీడీసీ కార్యాలయానికి చేరుకున్నారు. రిటర్నింగ్ అధికారి వసంత్‌బాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎందుకు కల్పించలేదని నిలదీశారు. పోస్టల్ బ్యాలెట్‌లోనే ఎన్నికల అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఇక సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యసాయి, అనంతపురం జిల్లాల కలెక్టర్లకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

అవకాశం కల్పిస్తాం : కలెక్టర్

టీటీడీసీలో శిక్షణ పూర్తయిన ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలోని డ్వామా కార్యాలయంలో శని, ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం టీటీడీసీ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. సత్యసాయి జిల్లా అధికారులతో మాట్లాడి ఫారం-12 అనంతపురం జిల్లా కేంద్రానికి సరఫరా చేయించి ఓటింగ్ కల్పిస్తామన్నారు. శనివారం అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 1,087 మందికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని పర్యవేక్షణ అధికారి లోకేశ్వరీ శనివారం సూచించారు. తొలిరోజైన శుక్రవారం 39 మంది, రెండో రోజైన శనివారం 278 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మిగిలిన వారూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బీకేఎస్ ఆర్డీటీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఆది, సోమవారమూ ఈ పోలింగ్ ఉంటుందని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు పక్రియ కొనసాగిందని తెలిపారు.

నేటి చంద్రబాబు పర్యటనను జయప్రదం చేద్దాం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం

అనంతపురం అర్బన్, మే 4 : ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు ఆదివారం సాయంత్రం అనంతపురం నగరానికి వస్తున్నారని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రాంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కూటమి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్, జోన్ - 5 ఇన్‌చార్జి నాని, మాజీ ఎంపీ నిమ్మ ల క్రిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే ఈరన్నలతో కలిసి ఆయన మాట్లా డారు. ఉమ్మడి అనంత జిల్లాలో అన్ని ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ప్రభాకర్ చౌదరి



శింగనమలలో ప్రచారం నిర్వహిస్తున్న అంబికా లక్ష్మీనారాయణ

కూటమి విజయంతోనే రాష్ట్రాభివృద్ధి

కూటమి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

గార్లదిన్నె, మే 4 : రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేనా, బీజేపీ కూటమి వల్లే సాధ్యమని అనంతపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం శింగనమలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీతో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వారికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం ఫలికారు. శింగనమల ఆత్మారామ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేవలం కూటమి విజయంతోనే సాధ్యమని, చంద్రబాబు నాయుడు సీఎం కావడంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టీడీపీ అధిక స్థానాలు గెలుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ నేతలు దోచుకోవడం... దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యంగా శింగనమల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి భర్త ఆలూరి సాంబశివారెడ్డి తన బంధువులను మండలానికి ఒకరిని పెట్టుకుని సర్వం దోచుకున్నారన్నారు. ఇలాంటి వారికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం నార్పలలో ముఖ్య నేతలతో కలసి మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.



శింగనమలలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న కూటమి అభ్యర్థులు

ఏపీఎల్ చైర్మన్‌గా మాంచోఫెర్రర్

అనంతపురం క్లాక్‌టవర్, మే 4: విశాఖపట్నంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గసమావేశంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్‌ను ఆంధ్రా ప్రీమియర్ లీగ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకు క్రికెట్ చరిత్రలో అరుదైన గుర్తింపు దక్కడం ఇదే మొదటిసారి. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో, జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు అవకాశాలు కల్పించడపై దృష్టి సారిస్తామని మాంచోఫెర్రర్ తెలిపారు.

టీడీపీతోనే ముస్లింలకు రక్షణ

జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్

గార్లదిన్నె, మే 4: బీజేపీ, టీడీపీ పొత్తు కొత్తేమీ కాదని, ముస్లిం, మైనార్టీలకు టీడీపీనే రక్షణ కవచమని వైసీపీ దుష్ప్రచాన్ని నమ్మొద్దని జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామదాసుపేట సమీపంలోని ద్విసభ్య కమిటి సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి గెస్ట్‌హౌస్‌లో ద్విసభ్య కమిటి సభ్యుడు ఆలం నరసా నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009, 2014లో కూడా బీజేపీతో టీడీపీ పొత్తు ఉందన్నారు. టీడీపీ ముస్లిం, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ పొత్తుతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, వాటిని ఎవరూ నమ్మరాదని సూచించారు. అనంతరం ముస్లిం మైనార్టీలు గౌస్‌మొద్దీన్, ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ మహబూబ్‌పీరా, వివిధ గ్రామాల్లోని మసీద్ ముత్తువల్లిలు, ఇమాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవినీతి జరిగిందని ఫిర్యాదు

అనంతపురం విద్య : గుంతకల్లు మండలం ఎంపీడీఓ కార్యాలయ పరిధిలో నాలుగేళ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ వినియోగంలో భారీగా అక్రమాలు జరిగాయని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓకు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి 2023 డిసెంబర్ వరకూ పనిచేసిన ఒక ఉన్నతాధికారి, మరికొందరు కింది స్థాయి సిబ్బంది కొందరు కాంట్రాక్టర్లతో కలసి ఈ అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సుమారు రూ. 85 లక్షల మేరకు ప్రభు త్వ సొమ్మును పక్కదారి మళ్లించారని ఆరోపించారు. ప్రస్తుత ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరికి గతంలో జరిగిన అక్రమాలపై ఆధారా లతో సహా ఫిర్యాదు చేసినా.... చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఈ అవినీతిపై విచారణ చేసి, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీసీఈఓను కోరినట్లు తెలిపారు.

జగన్‌ను ఓడిస్తేనే పంచాయతీలకు నిధులు

ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ వ్యవస్థపక అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్



అనంతపురం అర్బన్, మే 4: జగన్‌ను ఇంటికి సాగనంపితేనే పంచాయతీ అభివృద్ధికి నిధులు వస్తాయని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. గ్రామాలు బాగుండాలంటే.. ఎన్డీయే కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ పాలనలో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాల అభివృద్ధికి జగన్‌రెడ్డి నిధులు ఇవ్వకపోగా ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఇలాంటి వ్యక్తి మరో సారి సీఎం అయితే గ్రామాల పరిస్థితి మరింత అధ్వానంగా మారతాయన్నారు. ఎన్డీయే కూటమి మేనిఫెస్టోలో గ్రామాలకు.... స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏం చేస్తామన్నది స్పష్టంగా చెప్పారన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడంతోపాటు వాటిపై స్థానిక ప్రజాప్రతినిధులకు పూర్తిగా హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, సర్పంచుల సంఘం ఉమ్మడి అనంత జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ, నాయకులు వేలూరి రంగయ్య, ఇస్మాయిల్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

గార్లదిన్నె, మే 4: మండలంలోని కల్లూరు, ఎగువపల్లి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలకు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. కల్లూరు ఆర్ఎస్‌లో షేక్ బాబావలి భార్య, ఎగువపల్లిలో పిల్లల శ్రీనివాసుల అమ్మ మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి... ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు అంజి, అశోక్, తెలుగుయువత జిల్లా కార్యదర్శి జగదీష్, తెలుగు యువత మండలాధ్యక్షుడు శ్రీనాథ్, మాజీ సర్పంచు గంగాధర్ పాల్గొన్నారు.

రేపు ఉద్యోగమేళా

అనంతపురం క్లాక్‌టవర్ : స్థానిక ఆర్డీటీ స్టేడియం ఎదురుగా ఉన్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో సోమవారం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి తెలిపారు. పదో తరగతి, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా చదివి 18-35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువకులు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణ, అనంతరం రూ.17 వేలు వేతనం, బోనస్, ప్రయాణ ఖర్చులు, నివాస సదుపాయం కల్పించి ఉద్యోగం కల్పిస్తామన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 77807 52418ను సంప్రదించాలని కోరారు.

7న క్రికెటర్ల ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, మే 4: అనంత క్రీడాగ్రామం ఆర్డీటీ స్టేడియంలో మంగళవారం అండర్-19 బాలుర జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు జనన ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, స్టడీసర్టిఫికెట్, క్రికెట్ కిట్, యూనిఫాంతో ఉదయం 9గంటలకు ఆ స్టేడియంలో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 98661 57250ను సంప్రదించాలని కోరారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డీబార్

అనంతపురం సెంట్రల్: ఎస్కేయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షల్లో మాస్ కాపియింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను డీబార్ చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి జీవీ రమణ శనివారం తెలిపారు. ఎస్వీ, ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాల్లో ఒకరు చొప్పున డీబార్ చేసినట్లు చెప్పారు.

స్ట్రాంగ్‌రూం పరిశీలన

అనంతపురం టౌన్ : జేఎన్‌టీయులో ఏర్పాటు చేసిన రాప్తాడు నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్‌ను కేంద్ర పరిశీలకుడు దీపక్ రామచంద్ర తవారే పరిశీలించారు. ఆయన వెంట కలెక్టరు వినోద్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.


గజమాలతో అమిలినేనికి స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు


మహిళలకు నమస్కరించి సమస్యలు అడుగుతున్న సురేంద్రబాబు

కళ్యాణదుర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుతాం

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

కళ్యాణదుర్గం, మే 4: కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలుపుతామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. శనివారం మండలంలోని గూబనపల్లి, దొడఘట్ట, కురాకుల పల్లి, ఒంటిమిద్ది, ముదిగల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో అమిలినేనికి పూలవర్షం కురిపించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవసరమైన మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో చాలా మందికి ఇళ్లు, ఇంటి స్థలాలు లేవని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ మంజూరు చేయించి పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. నేడు ఏ గ్రామంలో చూసినా టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ ప్రజాబలంతోనే కళ్యాణదుర్గంలో అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని, ప్రతి గ్రామంలో చంద్రబాబునాయుడి పాలనను కోరుకుంటున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. అందరూ ఒక్కటిగా వుంటూ వైసీపీకి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సిద్ధంగా వుండాలన్నారు. సొంత వైసీపీ నాయకులే ఆ పార్టీని చీదరించుకునే స్థాయికి వెళ్లిందంటే ఆ పార్టీ ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే చంద్రబాబు నాయుడును గెలిపించే దిశగా అడుగులు ముందుకు వేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే బీటీపీ ప్రాజెక్టును పూర్తి చేసి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగు, తాగునీరు ఇవ్వడమే ప్రధాన లక్ష్యమన్నారు. నియోజక వర్గంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఉపాధి అవకాశాలు లేక బెంగళూరుకు వలసలు వెళుతున్నారన్నారు. వలసలను పూర్తిగా అడ్డుకట్ట వేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక భద్రత, భావి తరాల భవిష్యత్తు బాగుపడాలంటే ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి చోటా రోడ్‌షోకు ప్రజలు అశేషంగా తరలివస్తున్నారంటే టీడీపీపై ఎంతటి ఆదరాభిమానాలు ఉన్నాయో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. 13వ తేదీన టీడీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.


నాయకులతో కలిసి గ్రామంలో పర్యటిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

టీడీపీతోనే ఉద్యోగావకాశాలు

కుందుర్పి: టీడీపీతోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు టీవీ రామన్న అన్నారు. శనివారం కేంద్రంలోని రిషి డిగ్రీ కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను గాలికి వదిలేసిందన్నారు. ప్రతి యేటా డీఎస్సీ నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ఒక డీఎస్సీని కూడా నిర్వహించిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీపై ఉంటుందన్నారు. 20లక్షలకు పైగా ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్లు చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగ వలసలు ఆగాలన్నా, పరిశ్రమలు రావాలన్నా అమిలినేని సురేంద్రబాబు ఎమ్మెల్యేగా గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తాం

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ

గుమ్మఘట్ట, మే 4: రైతుల భూములను కబ్జా చేయడానికి జగన్ అమలు చేసేందుకు సిద్ధమైన ల్యాండ్ టైటిల్ చట్టాన్ని తెలుగుదేశం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గొల్లపల్లి, గలగల, పైదొడ్డి, కేపీదొడ్డి, రంగసముద్రం, తాళ్లకెర, గుమ్మఘట్ట, గోనబావి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోడ్‌షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో అవినీతి, అరాచకం తప్ప ప్రజలకు ఒనగూరిందేమి లేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే బీసీలకు 50 ఏళ్లకే పింఛన్‌తో పాటు వృద్ధులు, దివ్యాంగులు, వితంతవులకు రూ.4 వేలు, రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఇంట్లో ఎంత మంది చదువుతున్న పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తారన్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతోందని, చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కాలవ శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గొల్లపల్లి, గలగల, తాళ్లకెర గ్రామాల్లో కాలవ శ్రీనివాసులు గజమాలలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు.


కాలవకు గజమాలతో స్వాగతిస్తున్న ప్రజలు


రోడ్‌షోలో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే..

రాయదుర్గం: రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతిలోనే ఉందని, 13వ తేదీన తేల్చుకోవాల్సి ఉంటుందని కాలవ శ్రీనివాసులు కుమార్తె కాలవ గౌతమి, కుమారుడు కాలవ భరత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉద్దేహాళ్, గోవిందవాడ గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాలవ శ్రీనివాసులు, అంబికా లక్ష్మీనారాయణలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే రాయదుర్గం పట్టణంలోని బీటీపీరోడ్డు, బైపాస్ రోడ్డు వద్ద కాలవ శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కాలవ శ్రీనివాసులు అల్లుడు అనిల్ డీ.హీరేహాళ్ మండలంలోని దొడఘట్ట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. దర్గాహోన్నూరు గ్రామంలో టీడీపీ తరపున ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరగోపాల్ ప్రచారం చేశారు.

30 కుటుంబాల చేరిక : గుమ్మఘట్ట మండలంలోని గోనబావి గ్రామంలో వైసీపీకి చెందిన 10 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. మారెప్ప, హనుమంతు, వెంకటేశులు, నాగరాజులతో పాటు మరో ఐదు కుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే తాళ్లకెర గ్రామంలో విద్యాకమిటీ చైర్మన్ జానమద్ది నాగరాజు, మత్స్యకారుల సంఘం సొసైటీ మాజీ అధ్యక్షుడు బెస్త లోకప్ప, గొల్ల క్యాతప్పలతో పాటు 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి కాలవ శ్రీనివాసులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

రెండు ఓట్లూ కూటమి అభ్యర్థులకు వేయండి

● ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం


పాతగుంతకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మనూరు

గుంతకల్లు, మే 4: ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని గుమ్మనూరు జయరాం ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఉదయం పట్టణంలోని 6, 7, 8, 26 వార్డుల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదని, ఉద్యోగాలు రావాలంటే యువత టీడీపీకి ఓటు వెయ్యాలని కోరారు. కార్యక్రమంలో బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, కోడి శీన, బండారు నగేశ్, కంబగిరి రాము పాల్గొన్నారు. సాయంత్రం జయరాం 31, 32 వార్డుల్లో ప్రచారం చేశారు. మండలంలోని చింతలాంపల్లి, వెంకటాంపల్లి, నెలగొండ గ్రామాల్లో గుమ్మనూరు శ్రీనివాసులు ప్రచారం చేశారు. నాయకులు గుమ్మనూరు వెంకటేశులు రామయ్య, రామాంజనేయులు, బొజ్జేనాయక్ పాల్గొన్నారు.


21వ వారులో ప్రచారం చేస్తున్న జయరాం కుమార్తె మంజుల

గుత్తి: టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం తరపున శనివారం పట్టణంలో ప్రచారాలు ఊపందుకున్నాయి. వార్డుల్లో అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రచారాలు చేపట్టారు. 1, 4, 5 వార్డులలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఆయన సతీమణి కమలమ్మ ఇంటింటికి తిరిగి జయరాంను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

పామిడి: మండలంలోని కట్టకిందపల్లి, దిబ్బసానిపల్లి, ఖాదర్‌పేట గ్రామాలలో శనివారం టీడీపీ నాయకులు ప్రచారం ముమ్మరంగా సాగింది. గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణస్వామి కుమారుడు మహేంద్ర ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయన్నారు. నాయకులు గంగాధర్ యాదవ్, రామాంజనేయులు యాదవ్, సోమనాథ్ రెడ్డి, హరి, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.


ఖాదర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మనూరు మహేంద్ర

సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి బందోబస్తు: ఎస్పీ

పామిడి, మే 4: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. మండల శాంతి భద్రతలు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌లపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గ్రామాలలో తరచూ పర్యటిస్తూ ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ఎన్నికల వేళ అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దవడుగూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

పెద్దవడుగూరు: మండలంలోని పెద్దవడుగూరు, కిష్టిపాడు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం ఎస్పీ అమిత్ బర్దర్ పరిశీలించారు. ఓటర్లకు ఏర్పాటుచేసిన సౌకర్యాలపై ఆరాతీశారు. అనంతరం గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, రూరల్ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్ఐ సాగర్, పెద్దవడుగూరు ఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు.

చీనీ చెట్లు దగ్ధం

కూడేరు, మే 4: మండలంలోని అరవకూరు గ్రామవాసి కమ్మేసాలమ్మకు చెందిన చీనీ తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 40 చెట్లు కాలిపోయాయి. బాధితురాలు తెలిపిన మేరకు శనివారం మధ్యాహ్నం సమయంలో తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైరింజన్ సహకారంతో ఆర్పారు. రూ.2.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయింది.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు


ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రాయదుర్గం రూరల్, మే 4: పట్టణంలోని బళ్లారిరోడ్డు ఈద్గా మైదానంలో వరుణుడి కరుణ కోసం ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. శనివారం ఈద్గా మైదానంలో వెయ్యి మందికిపైగా హాజరై ప్రభుత్వ ఖాజీ మహ్మద్ సైపుల్లా, ఉలమాల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.

ఉపాధ్యాయుడి మృతి

తాడిపత్రిటౌన్, మే 4: పట్టణ సమీపంలోని కడపరోడ్డులో శనివారం ఉదయం ఉపాధ్యాయుడు రామాంజనేయులు (55) మృతిచెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. జిల్లాలోని ఉరవకొండ పట్టణంలోని రంగావీధికి చెందిన రామాంజనేయులు బొమ్మనహాల్ మండలం చంద్రగిరి గ్రామంలోని పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్నాడు. ఎన్నికల విధుల నిమిత్తం శిక్షణకు గాను 3వ తేదీన తాడిపత్రికి వచ్చాడు. శనివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన ఆయన రోడ్డుపక్కన శవమై కనిపించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు ఆరాతీసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. రామాంజనేయులకు భార్య మాలతితోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.


రామాంజనేయులు (ఫైల్)

పక్షం రోజుల్లో ఇద్దరి మృతి

బొమ్మనహాళ్: మండలంలోని చంద్రగిరి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇద్దరు ఉపాధ్యాయులు పక్షం రోజుల్లోనే మృతి చెందడం దురదృష్టకరం. గత నెలలో విధులకు హాజరవుతూ తెలుగు ఉపాధ్యాయుడు ముస్తాఫ్ అహ్మద్‌ఖాన్ వడదెబ్బతో మృతి చెందగా అదే పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు తాడిపత్రి పట్టణ సమీపంలో మృతి చెందడం దురదృష్టకరమని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ఉరవకొండ, మే 4: అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ అధికారులు పట్టుకున్నారు. నియోజకవర్గంలోని కొత్తకోట శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారు. నాగరాజు, బాలంజినేయులు, ధనంజయ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్దనుంచి 1344 టెట్రా ప్యాకెట్లు, 2 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు. దాడుల్లో సీఐ ప్రవీణ్‌కుమార్ నాయక్, సిబ్బంది హేమంత్, వాసు, శివయ్య పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్: అక్రమంగా తరలిస్తున్న 18 కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కట్ట రంగప్ప అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ పోలీసులు తెలిపారు. శనివారం కర్ణాటక సరిహద్దు మారమ్మ గుడి టెంపుల్ వద్ద ఏర్పాటు చేసి చెక్‌పోస్ట్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా గుమ్మఘట్ట మండలం చెరువుదొడ్డి గ్రామానికి చెందిన కట్ట రంగప్ప అనే వ్యక్తి కారులో 18 కర్ణాటక మద్యం బాటిళ్లు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు.

నాటుసారా ఊట ధ్వంసం

బెళుగుప్ప, మే 4: బెళుగుప్ప గ్రామ శివార్లలో శనివారం నాటుసారా తయారీ స్థావరాలపై సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి 300 లీటర్ల ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. సారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి ఊటతో పాటు తయారీ సామగ్రిని ధ్వంసం చేశామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విడపనకల్లు, మే 4: మండలంలోని హావళిగి గ్రామంలో మూడు రోజుల క్రితం పేకాట స్థావరంపై పాల్తూరు పోలీసులు దాడులు చేసి వైసీపీకి చెందిన పేకాట రాయుళ్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ. 10వేలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికలు సమయం కావటంతో తమకు ఓటు బ్యాంక్ పోతుందని, అదే గ్రామానికి చెందిన ఓ వైసీపీ నేత పాల్తూరు పోలీసులకు ఫోన్ చేసి వారిని వదిలేయాలని ఆదేశించటంతో వారిపై ఎటు వంటి కేసు నమోదు చేయకుండా వదిలేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న నగదును, సెల్‌ఫోన్లును వెనక్కి ఇచ్చి పంపినట్లు తెలిసింది. పేకాట రాయుళ్లను వదిలేయటంతో పలువురు టీడీపీ నాయకులు పాల్తూరు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

తాడిపత్రిటౌన్, మే 4: పట్టణ సమీపంలోని పుట్లూరురోడ్డు రైల్వేట్రాక్‌పై శనివారం షాహీద్‌బాషా (20) అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసపురానికి చెందిన రఫీ, రషీదా దంపతుల కుమారుడు షాహీద్‌బాషాకు కొంతకాలంగా మతిస్థిమితం లేక బాధపడుతుండేవాడు. పలుచోట్ల వైద్యం చేయించినా ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తిచెంది రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

గుత్తిలో వ్యక్తి...

గుత్తి, మే 4: పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాల సమీపంలో రైలు కింద పడి శనివారం జనార్ధన్(45) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన జనార్ధన్ గ్రామం వదిలి కొంత కాలంగా గుత్తి ఆర్ఎస్ సుందరయ్య కాలనీలో జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక, మానసిక, కుటుంబ సమస్యలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్ఐ నాగప్ప తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

శేషవాహనంపై విహరించిన శ్రీవారు

బొమ్మనహాళ్, మే 4: మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీవారు సూర్యప్రభ వాహనం, శేషవాహనంపై విహరించారు. వేదపండితుల ఆధ్వర్యంలో పవిత్ర గంగాజలాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ, పుష్పాలంకరణ, మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం సూర్యప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. రాత్రి శేషవాహనంలో స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

పామిడి, మే 4: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ డాక్టర్ సరళమ్మ సూచించారు. స్థానిక సీహెచ్‌సీని శనివారం ఆమె తనిఖీ చేశారు. పలు రికార్డులు, ఆసుపత్రి భవనాన్ని, ఆపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలకు వచ్చే ప్రతి రోగికి బీపీని తప్పకుండా చూడాలన్నారు. రోగి పట్ల ఆప్యాయతతో పలుకరిస్తే వారికి మన వైద్యం పట్ల నమ్మకం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, సీహెచ్‌సీ వైద్యాధికారి శివకార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

పామిడి, మే 4: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం టీడీపీ నాయకులతో ఆయన సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం బాగుపడాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, రామకృష్ణ, వడ్డే శివకుమార్, సూరి, మస్తాన్ పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి

బెళుగుప్ప, మే 4: కూటమి అభ్యర్థులను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతమ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండలంలో శీర్పి, యలగలవంక, నరసాపురం తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు సుధీర్, నగేష్ పాల్గొన్నారు.


ఓట్లు అభ్యర్థిస్తున్న జనసేన నాయకులు

నేడు కాలవ పర్యటన ఇలా...

రాయదుర్గం రూరల్, మే 4: కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఆదివారం రాయదుర్గం పట్టణంలోని 7, 8 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సీతారామాంజనేయ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కుర్ని సమాజ కులస్థులతో ఆత్మీయ కలయిక సమావేశంలో పాల్గొంటారు.

484 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

గుంతకల్లుటౌన్, మే 4: పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ పాఠశాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. 484 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం మొత్తం 2936 మందికి గాను 574మంది ఓటును వినియోగించుకున్నారని ఆర్వో శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

తాడిపత్రిటౌన్: తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి శనివారం 404 పోస్టల్ బ్యా లె ట్ ఓట్లు నమోదయ్యాయని త హసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. పట్టణ సమీపంలోని ఆ దర్శపాఠశాలలో ఏర్పాటుచేసిన కేంద్రంలో 404 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వి నియోగించుకున్నారని ఆయన తెలిపారు.

అవినీతి జరిగిందని ఫిర్యాదు

అనంతపురం విద్య, మే 4: గుంతకల్లు ఎంపీడీఓ కార్యాలయంలో అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓకు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ వినియోగంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2019 నుంచి 2023 డిసెంబర్ వరకూ పనిచేసిన ఒక ఉన్నతాధికారి, మరికొందరు కింది స్థాయి సిబ్బంది కొందరు కాంట్రాక్టర్లతో కలసి ఈ అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రూ.85 లక్షల మేరకు ప్రభుత్వ సొమ్మును పక్కదారి మళ్లించారని ఆరోపించారు. ప్రస్తుత ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరికి గతంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా.... చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 4: ఎన్నికల్లో సైకిల్‌గుర్తుకు ఓటువేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆలూరు, సజ్జలదిన్నె, బుగ్గ, ఇగుడూరు, చుక్కలూరు గ్రామాల్లో శనివారం ఆయన రోడ్‌షో, బహిరంగ సభలు నిర్వహించారు. సభల్లో ఆయన మాట్లాడుతూ చాలా గ్రామాల్లో తాగు, సాగునీటితోపాటు విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదట ఈ సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరిస్తానన్నారు. కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు లేక బస్సు రావడం లేదన్నారు. ఐదేళ్లలో పాలకులు చేసింది ఏమి లేదని ఆరోపించారు. 2014 టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్ప ప్రస్తుతం ఏమీ కనిపించడం లేదన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ప్రతి గ్రామంలో ఆయనకు మహిళలు పెద్దఎత్తున బ్రహ్మరథం పట్టారు. ఆలూరు గ్రామంలో పలువురు వైసీపీ మద్దతుదారులు టీడీపీలో చేరారు. తిరుపాల్‌రెడ్డి, సుబ్బయ్య, గంగాధర్, ఆదినారాయణ, సురేష్, హరినాథ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు: మండలంలోని బుగ్గ, అయ్యవారిపల్లి గ్రామాల్లోని వైసీపీకి చెందిన 40కుటుంబాలు శనివారం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుమునుపు జేసీ ప్రభాకర్‌రెడ్డికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఎంఎ రంగారెడ్డి, వెంకటరెడ్డిపల్లి రామకృష్ణారెడ్డి, అభిరుచి నారాయణరెడ్డి, గోరా పాల్గొన్నారు.


ప్రజల మధ్య జేసీ అశ్మిత్‌రెడ్డి


రోడ్‌షోలో మాట్లాడుతున్న జేసీ అశ్మిత్‌రెడ్డి

జగన్ మళ్లీ వస్తే మీ భూములు మీవి కావు..

యాడికి: జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మీ భూములపై మీకు ఎలాంటి హక్కులు ఉండవని మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిక్కేపల్లి, బోయరెడ్డిపల్లి గ్రామాల్లో పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దివాకర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన వెంట క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రుద్రమనాయుడు, టీడీపీ నాయకులు నాగిరెడ్డి, దివాకర్‌రెడ్డి, పేరం రవి, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

పెద్దపప్పూరు: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు కాకర్ల రంగనాథ్ ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని వరదాయపల్లి, ముచ్చుకోట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేడు పెద్దవడుగూరులో..: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి ఆదివారం పెద్దవడుగూరులో రోడ్‌షో, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. 3.30గంటలకు అప్పేచర్ల, 4.30గంటలకు కిష్టిపాడు, 5.30గంటలకు లక్షుంపల్లి, 6.30గంటలకు పెద్దవడుగూరులో సభ ఉంటుందన్నారు.